17వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 8 ఫిబ్రవరి 2024 | పేజీలు : 12

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీ ప్యాట్ల మొదటి స్థాయి పరిశీలన క్షుణ్ణంగా చేపట్టాలి



### వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి07):

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీ ప్యాట్ల మొదటి స్థాయి పరిశీలన క్షుణ్ణంగా చేపట్టాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. బుధవారం ఆయన వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల మార్కెట్‌యార్డు గిడ్డంగుల్లో ఉన్న ఈవిఎం స్ట్రాంగ్ రూంలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఈవీఎంల మొదటి విడత పరిశీలన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మిగతా 3లో

### టెన్త్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

## 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 7) జిల్లాలో 10వ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. బుధవారం సమీకృతాఎత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అధ్యక్షతన 10వ తరగతి పరీక్షల పై ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గత సంవత్సరం కంటే అత్యుత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ప్రధానోపాధ్యాయులు పని చేయాలన్నారు. విద్యార్థులు 10వ తరగతిలో పాస్ అయితేనే జీవితంలో మెరుగైన స్థితిలో ముందుకు సాగుతారని తెలిపారు. గతంలో కంటే ప్రభుత్వ పాఠశాలల్లో వనరులు మెరుగు పడ్డాయని, విద్యార్థులు ఎంత వెనకబడి ఉన్నా మెరుగైన శిక్షణ ఇస్తే ఉత్తమ ఫలితాలు సాధించగల గుతారన్నారు. వందకు వంద శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలని, ప్రతి విద్యార్థి పాస్ అయ్యేలా శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించినా విద్యార్థులు ఫెయిలైతే అది మన బోధన లోపమేనని అన్నారు. గత ఫలితాలను దృాఎష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధించడానికి ప్రయత్నించాలని అన్నారు. గురువులకు తన శిష్యుడు ఉన్నత స్థానానికి వెళితే ఎంత గౌరవంగ భావిస్తారో, అదే ఫెయిలైతే అంతే అవమానంగా భావించాలన్నారు. 10వ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని సూచించారు. మిగతా 2లో

## రాష్ట్ర ప్రజల హక్కులను తాకట్టు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- నీళ్ళు, నిధులు, నియామకాల ఆకాంక్షతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది
- రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు 10 ఏళ్ళలో కేసీఆర్ రాజీ పడలేదు
- రైతులకోసం డిల్లీలో కేంద్రంలో పోరాడారు
- గోదావరి, కృష్ణ నదుల నీటి వాటకోసం కృషి చేశారు
- మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి
- ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీను అమలు చేయకుండా దాటవేసే దోరణి
- మెడికల్ కాలేజీ రద్దు చేస్తామనడం తీవ్ర అన్యాయం



కందుకూరు,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07): తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష నీళ్ళు, నిధులు,నియామకాలకై ఏర్పడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల హక్కులను కాలరాస్తుందని మాజీ మంత్రి, మహేశ్వరంశాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి విమర్శించారు. బుధవారం కందుకూరు మండల పర్యటనలో భాగంగా వీలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... మిగతా 2లో

## ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ గారడి చేస్తుంది

- టిఆర్ఎస్ కుటుంబ పాలన అంతమైంది
- మజ్లిస్ అభ్యర్థిని గట్టిగా ఢీ కొంటాం
- దేశంలో మరోసారి మోడీ ప్రభుత్వమే
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 7): తెలంగాణలో ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ గారడి చేస్తుందని కేంద్ర పర్యాటక మంత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం మండల అమీర్‌పేట్ గ్రామంలో చేపట్టిన గావ్ చలో (పల్లేకు పోద్దాం) అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మిగతా 2లో

## అవిశ్వాసం కంటే విశ్వాసం వైపే మొగ్గు!






మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 07):

అవిశ్వాసం కంటే కార్పొరేటర్లు విశ్వాసంగా ఉండే మేయర్ జక్కా వెంకట్ రెడ్డి వైపే మొగ్గు చూపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న అవిశ్వాస తీర్మానాల హడావిడికి... తెర పడిందనే అనిపిస్తుంది....మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి తెర వెనుక నుండి నడిపిస్తున్న అవిశ్వాస తతంగంలో మొత్తం 26 మంది కార్పొరేటర్లకు గాను అవిస్వాసానికి కేవలం 12 మంది కార్పొరేటర్లు ఉంటే మెజార్టీ కార్పొరేటర్లు మేయర్ జక్క వెంకట్ రెడ్డి వైపు 14 మంది ఉన్నారని తేటతెల్లమవుతుంది. మిగతా 3లో

- పీర్జాదిగూడలో వీగిన అవిశ్వాసం..?
- పోటా పోటీగా సాగిన విహార యాత్రలు
- పక్కా జక్కా నే మేయర్..!
- క్యాంప్ రాజకీయాలకు తెరదింపిన కార్పొరేటర్లు...
- మేయర్ జక్కకు మద్దతుగా 14 మంది..
- వ్యతిరేక వర్గంలో 12...?
- అవిశ్వాసానికి మెజారిటి కార్పోరేటర్లను కూడబెట్టడంలో మాజీ ఎమ్మెల్యే విఫలం..?
- మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎత్తులను చిత్తు చేసిన మేయర్ జక్కా...
- అవిశ్వాసానికి పారని పాచికలు...

# రాష్ట్ర ప్రజల హక్కులను తాకట్టు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి...** గోదావరి, కృష్ణా నదులు నీటి వాటా కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావాలని నీటి వాటా కోసం నాటి నేటి వరకు కేసీఆర్ సుప్రీం కోర్టు, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళారని తెలిపారు. కృష్ణా నది నుండి వచ్చే నీటితో మహబూబ్‌నగర్,రంగారెడ్డి, నల్గొండ,ఖమ్మం, హైద్రాబాద్ జిల్లాల ప్రజలకు ఇబ్బందులు రాకుడదని సుప్రీం కోర్టుకు వెళ్లారని, కోర్టులో విత్ డ్రా చేసుకుంటే కృష్ణా ట్రిబునల్‌కు అప్పజెప్పుతామని కేంద్ర మంత్రి హామి ఇస్తే సుప్రీం కోర్టు నుండి విత్‌డ్రా చేసుకున్నారని సబితారెడ్డి పేర్కొన్నారు. రెండు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను బోర్డు పరిధిలోకి తీసుకరావాలని ప్రయత్నిస్తే తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందని కేసీఆర్ పది సంవత్సరాల నుండి కృష్ణా యాజమాన్య బోర్డుకు( కేఆర్‌ఎంబి) అప్పచెప్పకుండా పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. దీనితో పాలమూరు రంగారెడ్డి అన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం కేవలం రెండు సమావేశంలోనే అధికారులు, సంబంధిత మంత్రి పాల్గొని కేఆర్‌ఎంబి ని బోర్డుకు అప్పచెప్పడం జరిగిందన్నారు. దానితో కృష్ణా నదిలో నీటి వాటా హక్కును కోల్పోవడమే కాకుండా, ప్రతి ఒక్కటి రివర్స్ బోర్డు ఆధీనంలోకి వెలుతుందన్నారు. పాలమూరు రంగారెడ్డి ద్వారా సాగునీరు రావడానికి అవకాశం లేకుండా పోతుందన్నారు. కేసీఆర్ చెప్పిన విధంగా ఎట్టి పరిస్థితుల్లో కేఆర్‌ఎంబి కి అప్పజెప్పడానికి వీలు లేదని తెలిపారని వివరించారు. హరీష్ రావు ప్రభుత్వం తీసుకవచ్చే వరకు కూడా చలనం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు, హక్కులకు భంగం కలుగకుండా వీలేదని పోరాటనిక సిద్ధమని నల్గొండలో 13 వ తేదిన భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుండి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అప్పచెప్పిన దానికి వెనక్కి తీసుకునే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుక వచ్చే విధంగా సభను విజయవంతం చేయాలని సూచించారు.తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాటం చేసే పార్టీ బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని అన్నారు.

★ఇచ్చిన హామీలను దాటవేసే దోరణి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది ఎమ్మెల్యే సబితారెడ్డి ఆరోపించారు. డిసెంబర్ డిసెంబర్ 9 న 2 లక్షల ఋణ మాఫీ, 4 పెన్షన్, రైతులకు 15 వేల రైతు బంధు వేస్తామని నేటికి అమలు కాలేదని విమర్శించారు. ఇచ్చిన గ్యారంటీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ తరుపున పోరాడుతామని హెచ్చరించారు.

★మెడికల్ కాలేజీ రద్దు చేస్తామనడం తీవ్ర అన్యాయం: గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైనా వైద్యం చేరువ చేయడానికి కేసీఆర్ కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట్ సమీపంలో మంజూరు చేసిన మెడికల్ కాలేజీ రద్దు చేయడం తీవ్ర అన్యాయమని ఎమ్మెల్యే తీవ్రంగా మండి పడ్డారు. 4 వందల పడకల ఆసుపత్రితో పాటు, మెడికల్ కాలేజిని మంజూరు చేస్తూ జీవో విడుదల చేశారని తెలిపారు. మెడిక ల్ కాలేజీని రద్దు చేస్తాం అంటే చూస్తు ఊరుకునేది లేదన్నారు. ప్రాంత ప్రయోజనాల కోసం పోరాటం చేస్తామని పేర్కొన్నారు. జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్, ఎంపీటీసీ రాజశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షులు జయేందర్, నాయకులు కాకి దశరథ, పాండు గౌడ్, బర్కం వెంకటేష్, మేఘనాథ్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, సదానంద్ గౌడ్, చంద్రశేఖర్, గౌరిగె రాజు, గోపాల్‌రెడ్డి, తాళ్ళ కార్తిక్,బొక్క దీక్షిత్‌రెడ్డి,

## టెన్త్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

# 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి

**మొదటిపేజీ తరువాయి...**విద్యార్థులు అత్యధిక శాతం మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టుల్లోనే వెనుకబడి ఉన్నారని, ఆలాంటి వారిపై ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే ఫలితం ఉంటుందని సూచించారు. ఉత్తమ ఫలితాల కోసం ఎక్కువగా స్లిప్ టెస్టులు, మాక్ టెస్టులు నిర్వహించి వాటిపై రివిజన్ చేస్తే విద్యార్థులకు ఫైనల్ పరీక్షల భయం పోతుందన్నారు. రివిజన్ చేస్తే విద్యార్థులు మరిచిపోరని తెలిపారు. ప్రాక్టీస్ ఎక్కువగా చేయించేలా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి పిల్లల వెనుకబాటుపై చర్చించి వారికి సూచనలు చేయాలన్నారు.అనంతరం విద్యశాఖ అధికారి సుషిందర్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు గ్రేడ్ విద్యార్థులను గుర్తించి 5 గురి చొప్పున బృ ఎందాలు చేసి మెరుగైన సూచనలు చేసి, పరీక్షలకు ప్రిపేర్ చేయాలన్నారు. పరీక్షలు జరిగే వరకు పాఠశాలలో ఎలాంటి కల్చరల్ యాక్టివిటీస్ లాంటివి నిర్వహించకుండ, విద్యార్థులచే ప్రతి సబ్జెక్ట్ ను ప్రాక్టీస్ చేయించి సబ్జెక్టు పై పట్టు సాధించి ఉత్తమ ఫలితాలు సాధించేలా చూడాలని తెలిపారు. ఉపాధ్యాయులు, ప్రధాన ఉపాధ్యాయులు సమష్టిగా పని చేస్తే పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, ప్రధాన ఉపాధ్యాయులు, ఎం.ఈ.ఓ లు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ గారడి చేస్తుంది



**మొదటిపేజీ తరువాయి...** బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం,డ్వాక్రా మహిళాలతో, రైతులతో,క్రీడాకారులతో జరిగిన ముఖాముఖీ కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని వర్గాల ప్రజలతో పాటు ప్రభుత్వం యంత్రాంగం మొత్తం నరేంద్ర మోడీ వైపు ఉన్నారని ,అవినీతి లేని అంకిత భావంతో దేశంలో పాలన జనరంజకంగా సాగుతుందని రాబోయే ఎన్నికల్లో మూడవ సారి నరేంద్ర మోడి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ లీడర్లు పదవు ల కోసం డబ్బుల సూట్కేసులు ఢిల్లీకి పంపుతున్నారని కాంగ్రెస్, బి.ఆర్.ఎస్, కోట్లు పంచినా మోడి గెలుపు ఆపలేరని, బిఆర్ ఎస్ అవసరం తెలంగాణగాకు లేదని, టిఆర్.ఎస్ పార్టీ బిఅర్ఎస్‌గా మారినపుడే ఆ పార్టీపని అయిపోయిందని కెసిఆర్ కుటుంబ పాలన అంతమైందన్నారు. ముస్లిం మహిళల హక్కులను పునరుద్ధ రించి వారికి రక్షణ కల్పించిన నరేంద్ర మోదికి ముస్లిం మహిళలు అండగా ఉన్నారని, హైద్రాబాద్ మజ్లిస్ అభ్యర్థి ఓవైసీని గట్టిగా డీ కొంటామని, తెలంగాణాలో మెజార్టీ పార్లమెంట్ స్థానాలు కైవసం చేసుకుంటామని స్పష్టంచేశారు. తొమ్మిదిన్నర ఏళ్ల మోడీ పాలనలో రాష్ట్రంలో ఐదువేల కిమి జాతీయ రహదారులను విస్తరించామని, 32 జిల్లా కేంద్రాలను జాతియ రహదారులతో అనుసంధానం చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానికే దక్కిందని పేర్కో న్నారు. పేదల సంక్షేమ, మహిళా సాధికారత, శాంతి భద్రతలు అపాటు ప్రపంచదేశాల్లో భారతదేశ గౌరవాన్ని పెంచిన మోడి ప్రభుతం కోసం బూత్ స్థాయి కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డిజిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, పాపయ్య గౌడ్, అనంతయ్య గౌడ్,కడారి జంగయ్య యాదవ్,మిద్దె సుదర్శన్ రెడ్డి, సోతర్ల సుదర్శన్ యాదవ్, టి యాదిష్, అయిళ్ల యాదయ్య గౌడ్, కుండె వెంకటేష్, కె నందీశ్వర్, శ్రీశైలం గౌడ్, మాధవాచారి, శ్రావణ్, మహిళా నాయకురాలు ఆదిలక్ష్మి, అనిత కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండి ప్రత్యేక అధికారిణి, కార్యదర్శిని సత్కరించిన హీరాసింగ్ నాయక్

కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07): కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతి ప్రత్యేక అధికారిణిగా బాధ్యతలు చేపట్టిన శ్రీలత , పంచాయతి కార్యదర్శి సత్యంలను బుధవారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు హీరాసింగ్‌నాయక్ ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషలాఫీసర్ శ్రీలత , కార్యదర్శి సత్యంలను గ్రామస్థులు, యూత్ కాంగ్రెస్ నాయకులు శాలువాలతో సత్కరించి మైసిగండి అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవచూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, నాయకులు రాము, తులసీరాం , చిన్న, విజయ్ తదితరులు పాల్గొన్నారు.





రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ ఫిబ్రవరి 7 గత నెలలో టి ఎస్ ఎస్ ఏ కి ఒక ఎన్నికల అధికారిని నియమించి దాని బైలాస్ ప్రకారం ఎన్నికలు జరపాలని ప్రభుత్వానికి ఒక వినతి పత్రం సమర్పించాలని సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని, దీనికి మద్దతుగా సచివాలయం మరియు అసెంబ్లీ ఉద్యోగులు సుమారు 700కు పైగా ఉద్యోగుల సంతకాల సేకరణ చేసి జనవరి 17వ తేదీన ఆ వినతి పత్రాన్ని చీఫ్ సెక్రటరీకి అందజేసామని టి ఎస్ ఎస్ ఏ అధ్యక్షులు సురేష్ తెలిపారు అయితే పాత హడక్ కమిటీ కాలపరిమితి ముగిసినందున నూతన కమిటీ యొక్క ఆవశ్యకత ఏర్పడిందని, దానికి అనుగునంగా మంగళవారం నాడు పాత బైలాస్ ప్రకారం ఉన్న ఏడు మంది ఆఫీస్ బేరర్స్ పోస్టుల కోసం ఆసక్తిగల అభ్యర్థుల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించబడినది. దీనికి ఎలక్షన్ ఆఫీసర్ గా శ్రీ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి ఎస్ ఓ టి ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ నుంచి నియమించడం జరిగింది. వారిలో నుండి కింది వాళ్లను తెలంగాణ రాష్ట్ర సచివాలయ సంఘం(టి ఎస్ ఎస్ ఏ ) యొక్క అడ్-హాక్ బాడీగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ కమిటీ యొక్క కాల పరిమిత ఆరు నెలలు లేదా ఎన్నికలు జరిగేంత వరకు మాత్రమే ఉంటుందని అన్నారు.

1.అధ్యక్షుడు: సురేష్.యన్, .S.O

2. ప్రధాన కార్యదర్శి: ప్రేమ్ (.దేవేందర్) .. A.S.O

3.ఉపాధ్యక్షులు: రాజేశ్వరి S.O

4.కోశాధికారి: వంశీధర్ రెడ్డి ధర్మ A.S.O

5.అదనపు కార్యదర్శి: సుజిత్ కుమార్ S.O (అసెంబ్లీ).

6.సంయుక్త కార్యదర్శి (O) శివాజీ A.S.O

7.సంయుక్త కార్యదర్శి (క్రీడలు): స్వామి S.O

# సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా 25న గిరిజనుల భారీ ర్యాలీ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 7 ) ఆమనగల్లు మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని సేవాలాల్ గిరిజన సేవా కమిటీ నిర్ణయించింది. బుధవారం ఆమనగల్లు పట్టణంలో సేవాలాల్ ఘడ్ బంజారా కమిటీ ఆధ్వర్యములో సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 25న ఆమనగల్లు పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా తాలూకాలో ఉన్న ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి, వెల్దండ, కల్వకుర్తి, చారగొండ లంబాడ గిరిజన సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ ర్యాలీనీ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు కడ్తాల్ల్ జెడ్పిటిసిదశరథ్ నాయక్, రవీందర్ నాయక్, కృ ఎష్ణానాయక్, పాల శంకర్ నాయక్, మల్లేష్ నాయక్, పాండు, శంకర్, సురేష్, నరేష్ నాయక్, రాములు, పురుషోత్తం, భాస్కర్, రాజేశ్, భాస్కర్, కుమార్, సురేష్ ఉన్నారు.

## హైదరాబాద్ ఇండియాకు ఐటీ హబ్‌గా మారింది

సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఐటీ రంగంలో హైదరాబాద్ఇండియాలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు పొం దిందని ఇక్కడ పెట్టుబడులకు, ఉపాధికి మంచి అవకా శాలున్నాయని నెదర్లాండ్స్ ఇండియా భూటాన్, నేపాల్ అంబాసిడర్ మారిసా గెరాడ్స్ అన్నారు. బుధవారం ఆమె నాలెడ్జ్ సిటీలోని డచ్‌కు చెందిన జిబియా సిఎంఐటీ, ప్లానెన్ సాఫ్ట్‌వేర్ సంస్థలను సందర్శించారు.

# కళాశాల యజమాన్యం వేధించారని విద్యార్థి ఆత్మహత్యాయత్నం

● రెండవ అంతస్తుపై నుండి దూకటంతో తీవ్ర గాయాలు. ● పరిస్థితి విషమం



ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్( ఫిబ్రవరి 07) : ఫస్ట్ సెమిస్టర్ లో మార్కులు తక్కువ వచ్చాయని యూనివర్సిటీ డీన్, యజమాన్యం వేధింపుల కారణంగా ఓ విద్యార్థి యూనివర్సిటీ భవనంపై నుండి దూకి ఆత్మహత్యాయ త్నానికి పాల్పడిన సంఘటన పోచారం ఐటీసీ పోలీసు స్టేషన్ పరిధి అనురాగ్ యూనివర్సిటీలో బుధవారం జరిగింది. తీవ్ర గాయాలు కావటంతో యూనివర్సిటీకి చెందిన నీలిమ హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. సంచలనం సృష్టించిన సంఘటన వివరాలు విద్యార్థి కుటుంబ సభ్యులు, పోచారం ఐటీసీ పోలీసుల కథనం ప్రకారం... మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ మండలం వెంకటాపూర్ లోని అనురాగ్ యూనివర్సిటీలో సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ గ్రామానికి చెందిన రైతు నక్కిరెడ్డి తిరుపతి రెడ్డి కుమారుడు జ్ఞానేశ్వర్ రెడ్డి(18) ఇంజనీరింగ్ (సీఎస్‌సీ) మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గత 4 రోజుల కిందట వచ్చిన ఫస్ట్ సెమిస్టర్ పరీక్ష ఫలితా లలో 4 సబ్జెక్టులలో ఫేయిల్ అయ్యాడు. పరీక్ష ఫలితాలు వెలువడినప్పటి నుండి డీన్ వి. శ్రీనివాస్ రావు హేళన చేస్తూ వేధింపులకు దిగాడు. ప్రతి రోజు చదువుకోవడానికి పనికి రావని, యూనివర్సిటీ కి సరిగ్గా రాకుండా దుమ్మాలు కొడుతావని, హేర్ కటింగ్ చేసుకోకుండా ఎందుకు క్లాస్‌కు వచ్చావని నిలదీయటంతో పాటు అందరి ముందు నిలబెట్టి కొట్టి అవమానపర్చినట్లు తమ కుమారుడు మంగళవారం ఫోన్ చేసి చెప్పినట్లు పేర్కొన్నారు. యూనివర్సిటీకి వచ్చి యజమాన్యంతో మాట్లాడుతామని చెప్పి సముదాయించామని, బుధవారం ఉదయం క్లాస్ కు వెళ్లగా మరల అదే తీరులో అవమానపర్చటంతోనే యూనివర్సిటీ సీ బ్లాక్ 2వ అంతస్తు పై నుండి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు పేర్కొన్నారు. తమ కుమారుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడేలా వేధింపులకు దిగిన కళాశాల డీన్ శ్రీనివాస్ రావు, యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత విద్యార్థి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్ బి.రాజువర్మ తెలిపారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ నుంచి దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి. వినోద్ కుమార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 07):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూల్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నదని మేడ్చల్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేస్తూ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం ద్వారా 2024 – 25 విద్య సంవత్సరంలో, 1వ, తరగతి డే స్కాలర్, 5వ, తరగతి రెసిడెన్సీయల్ కు, షెడ్యూల్డ్ కులానికి చెందిన విద్యార్థులు అర్హులనీ, విద్యార్థులను చేర్చుకొనుకుటకు ఆసక్తి గల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల నుండి దరఖాస్తులు కోరుతున్నామని వినోద్ కుమార్ అన్నారు. ఈ దరఖాస్తులు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించుటకు ఈ నెల 26 వ, తేదీ వరకు అవకాశముంద న్నారు. ఇతర వివరములకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు.

# అవిశ్వాసం కంటే విశ్వాసం వైపే మొగ్గు!

**మొదటిపేజీ తరువాయి...**

ఎన్నితాయిలాలు ప్రకటించినా, భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలు చేసిన ప్రజాభిమానం ఉన్న నాయకుడికే మా మద్దతు అని మెజారిటీ కార్పొరేటర్లు నిలవడంతో అవిశ్వాసం పెట్టినా నిలువదని, వీగిపోతే మొదటికే మోసం వస్తుందనే భయంతో పెట్టకుండానే ఇప్పుడున్న మేయర్ ని కొనసాగించాలని కార్పొరేటర్లు అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ని తాయిలాలు ప్రకటించిన ప్రస్తుతం ఉన్న కార్పొరేటర్లు వాటికి తలగ్గొక మేయర్‌కు అనుకూలంగా ఉంటేనే తమకు లాభమనే ఉద్దేశంతో కార్పొరేటర్లు అడుగులు వేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి నడిపిస్తున్న అవిశ్వాస డ్రామాలో సొంత పార్టీ మేయర్‌పై కొంతమంది కార్పొరేటర్లు అవిశ్వాసానికి తెర లేపడంతో వీరు త్వరలోనే మాజీ ఎమ్మెల్యే అధ్వర్యంలో పార్టీ మారే ఆలోచనలో ఉన్నారని ప్రజల్లో చర్చ జోరుగా నడుస్తుంది. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను నిశితంగా గమనిస్తున్న పార్టీ క్యాడర్ రెండుగా విడిపోయి వారి అభిమాన నాయకులకు మద్దతుగా సామాజిక మాధ్యమాలలో పోస్టులు షేర్ చేస్తున్నారు. ప్రస్తుతం గెలిచిన కార్పొరేటర్లు ఒకవేళ పార్టీ మారితే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం తమకే లభించవచ్చు అని కొందరు నాయకులు ఇప్పటినుండే అందుకు తగినట్లుగా పావులు కదుపుతూ వ్యూహాలు రచిస్తున్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యే మల్లారెడ్డిని కాదని కాంగ్రెస్ పార్టీలో చేరినా మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి చెప్పినట్టు వింటే తమ డివిజన్ లో మరో వర్గం తయారయ్యే అవకాశం స్పష్టంగా కనబడడంతో ఎందుకు లేనిపోని తలనొప్పి తెచ్చుకోవాలని ఉద్దేశంతో కార్పొరేటర్లు భావిస్తున్నట్టు తెలియ వచ్చింది.

**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హవా ఉన్నప్పటికీ...**
**మేడ్చల్‌లో మాత్రం బీఆర్ఎస్ పార్టీదే అనిపిస్తుంది**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి హవా ఉన్నప్పటికి మేడ్చల్ నియోజకవర్గంలో మాత్రం బీఆర్ఎస్ పార్టీ బలంగా కనబడుతుంది. నియోజకవర్గ పరిధిలో ఉన్న కార్పొరేషన్ లు, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లో బలంగా బీఆర్ఎస్ క్యాడర్ ఉండడం వలన ప్రస్తుత ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అవలీలగా గెలిచారు. క్యాడర్ బలంగా ఉండడం కారణంగానే క్యాంపు రాజకీయాలు జరుగుతున్న ప్పటికీ ఆవిశ్వాసానికి తగ్గ బలం లేకపోవడంతో పలు చోట్ల అవిశ్వాసం వీగిపోయిన సందర్భాలు ఏర్పడుతున్నాయి.

**పోటా పోటీగా సాగిన విహార యాత్రలు..**

పోటా పోటీగా సాగిన విహార యాత్రలకు కార్పొరేటర్లను తరలించడంలో మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి వేసిన ఎత్తులను మేయర్ జక్కా చిత్తూ చేశారనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. ఇదే సందర్భంలో మేడ్చల్ నియోజక వర్గంలో బలంగా ఉన్న బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్లలో అవిశ్వాసానికి అడుగులు పడినప్పటికీ కార్పొరేటర్లు నాన్చుడు ధోరణితో ముందుకు వెళ్లలేని పరిస్థితి నెలకొనడంతో మళ్ళీ పక్కా జక్కా వెంకట్ రెడ్డి మేయర్ అనే విషయం ప్రజలు కూడా బహిరంగానే మాట్లాడుకుంటున్నారు.

## దౌర్జన్యంగా ఇండ్లు కూల్చి తమను రోడ్డుపైకి తెచ్చిన అధికారులపై చర్యలు తీసుకొని

# తమకు న్యాయం చేయాలి



బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్న దృశ్యం.

ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్( ఫిబ్రవరి 07) : దౌర్జన్యంగా ఇండ్లను కూల్చి వేసి తమను రోడ్డు పైకి తెచ్చిన అధికారులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు వాపోయారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ సర్వేనంబర్ 3 / 1లో మంగళవారం తెల్లవారు జామున పేదల ఇండ్లను కూల్చివేయగా బుధవారం విలేకర్ల సమావేశం లో బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఇంటి నంబర్లు ఉన్నాయని, మున్సిపాలిటీకి పన్నులు కడుతున్నామని వారు పేర్కొన్నారు. తెల్లవారు జామున రెవెన్యూ అధికారులు పోలీసు బలగాలతో దౌర్జన్యంగా తమ ఇండ్లలోని సామాన్లు బయటేసి తమను బయటకు నెట్టి జెసిబిలతో ఇండ్లు కూల్చివేశారని వాపోయారు. ప్రభుత్వం స్పందించి తమకు తగు న్యాయం చేయాలని కోరారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీ ప్యాట్ల మొదటి స్థాయి

### పరిశీలన క్షుణ్ణంగా చేపట్టాలి



వివరాలు పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

**మొదటిపేజీ తరువాయి...**

సోమవారం 5వ తేదీ నుండి మొదలయ్యి ఈనెల 14 వరకు ఫస్ట్ లేవల్ చెకప్ నిర్వహించడం జరుగుతుందని వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రాథమికంగా పరిశీలన జరిపేందుకు ఈసిఐఎల్ కు చెందిన 12 మంది సాంకేతిక నిపుణుల బృందం ఈవీఎంల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్,వికారాబాద్ ఆర్డీఓ విజయకుమారి,పాల్గొన్నారు.

## ఇంటి వద్దకి కరెంటు సిబ్బంది వచ్చినపుడు వారికి సహకరించాలి

### డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్ సుధా మాధురి



ధారూర్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 07):
మండల కేంద్రంలో డైరెక్టర్ ఫైనాన్స్ సుధామాధురి బుధవారం అధికారుల తో కలిసి గృహజ్యోతి పథకం అమలు కోసమై బిల్లింగ్‌లో భాగంగా రేషన్ కార్డు,ఆధార్ కార్డు,సిబ్బంది సరిగ్గా ఎంటర్ చేస్తున్నారా లేదా అని ధారూర్ సెక్షన్,ధారూర్ టౌన్ లో ఇన్స్పెక్షన్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తులు మీ ఇంటి వద్దకి కరెంటు సిబ్బంది వచ్చినపుడు రేషన్ కార్డు ఆధార్ కార్డు,ఫోన్ నెంబర్ తో సిద్ధంగా ఉండాలని కోరడం జరిగింది. వీరి వెంబడి ఎస్ఈ జయరాజు,ఎస్ఎఓ శ్రీనివాస్ నాయక్,ఎఓ శ్రీనాథ్ రెడ్డి,ఎడిఈ సత్యనారాయణ రెడ్డి,ఎఈ వేణుగోపాల్ రెడ్డిఎఎఓ లక్ష్మయ్య,లు వున్నారు.

PASSPORT MISSING

I, POLISHETTI MADHURAVANI D/o. AROGYAM, R/o. 4-391/4/A/1, Vemana Nagar, Ghatkesar, Medchal Malkajgiri District, TS, have lost my Indian Passport bearing application **file No HY75C5101009123** (Passport Number unavailable) at my Residence.

If anybody found please contact:

+91 88853 11992

# సర్పంచ్‌ల పదవీకాలం సువర్ణ అధ్యాయం

- 5 సంవత్సరాల సర్పంచ్ అవకాశం సువర్ణ అధ్యాయం
- మాజీ మంత్రి, శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి
- సర్పంచ్‌ల సేవలను అభినందించిన జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి











కందుకూరు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07):ఐదు సంవత్సరాల సర్పంచ్‌ల పదవికాలం సువర్ణ అధ్యామని, పదవికే విరమణ కాని ప్రజా సేవకు కాదని జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు సబితాఇంద్రా రెడ్డిలు అన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో వెంకట్రాములు అధ్యక్షతన ఐదేళ్ళ పదివికాలం పూర్తి చేసకున్న కందుకూరు మండల సర్పంచ్ సర్పంచ్‌ల వీడ్కోలు సభకు ముఖ్యఅతిథులుగా హజరై ఘనంగా సన్మానించారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మానస పుత్రిక పల్లెప్రగతితో ప్రగతి ఫలాలు పల్లెకు చేరాయని అన్నారు.కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ గ్రామాలుగా ప్రకటిస్తే 20 గ్రామాలు తెలంగాణ నుండి ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. స్వచ్ఛ గ్రామాలుగా తీర్చి దిద్దడం వెనుక సర్పంచ్ శ్రమ వెలకట్ట లేనిదని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ పథకం ప్రవేశ పెట్టిన సర్పంచ్‌లు చాలెంజ్ తీసుకుని సకాలంలో పూర్తి చేయడం అభినందించ దగ్గ విషయమన్నారు. కరోనా కష్ట కాలంలో ప్రాణాల సైతం లెక్క చేయకుండా ప్రజల ప్రాణాలను రక్షించారని అభినందించారు. కేసీఆర్ అందించిన సహకారంతో గతంలో ఎన్ని లేని విధంగా గ్రామ నర్సరీలు, డంపింగ్ యార్డులు, పల్లెప్రకృతి వనాలు, ట్రాలీలు, ట్యాంకర్లు, వైకుంఠదామాలు, క్రీడా ప్రాంగణాలు వంటి సౌకర్యాలను కల్పించారని తెలిపారు. భవిష్యత్ తరాలకు పర్యావరణం రక్షించడానికి హరిత విప్లవానికి నాంది పలికారని పేర్కొన్నారు. సకల సౌకర్యాలు కల్పిస్తూ గ్రామాల భవిషత్‌కు బాటలు వేశారని, గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం దిశగా తీర్చిదిద్దారని కితాబిచ్చారు. ఐదేళ్ళ పదవికాలం ద్విగిజయంగా పూర్తి చేసుకున్న సర్పంచ్‌లు, ఉసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందనలు తెలిపారు. గ్రామాల ప్రథమ పౌరులుగా మీ సేవలు అమోఘం అని మీసేవలకు గుర్తింపుగా రిజర్వేషన్లు, అన్ని అవకాశాలు కలిసి వచ్చి తిరిగి ప్రజా క్షేత్రంలోకి తిరిగి రావాలని ఆకాంక్షించారు.

★సర్పంచ్‌లు మాట్లాడుతూ... ప్రజాసేవకు ప్రజలు కల్పించి సదాకాశం గుర్తింపు సంతృప్తిని ఇచిందని అన్నారు. మంత్రి సబితాఇంద్రారెడ్డి, జడ్పీ చైర్పన్ అనితారెడ్డి, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఎంపీపీ మంద జ్యోతి పాండు, అధికారుల సహకారం, గ్రామ ప్రజలు, పారిశుధ్యకార్మికుల భాగస్వామ్యంతో గ్రామాలను అభివృద్ధి వైపు తీసుకెళ్ళామని ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, సర్పంచ్‌లు కాకి ఇందిరమ్మ, డిల్లీ సరళమ్మ, పల్లె వసంత,ఆర్.విజయ, బ్రాహ్మణపల్లి జ్యోతి, గౌరిగె కళమ్మ, అనిత, ఆదర్ల గీతేశ్వరి, పొలమోని శ్రీలత, పొలమోని బాలమణి, సదాలక్ష్మి, శమంతకమణి, యాచారం సుగుణమ్మ, వాసవిరేఖ, గోవర్ధన్, ప్రభాకర్, శ్రీనివాస్, మల్లారెడ్డి, రామ కృష్టారెడ్డి, గోపాల్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, రామ చంద్రారెడ్డి, సుమన్ నాయక్,సాయిలు, మహేష్, శ్రీనివాస్ చారీ,సోమ్లా నాయక్, బాలకృష్ణ, పరంజ్యోతి,ఎంపీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, రాములు, ఇందిరదేవేందర్,రాజమ్మ, ఎల్మటి లక్ష్మి దేవేందం రెడ్డి, మాజీ జడ్పీటీసీ పెద్దరామయ్య,నాయకులు కాకి దశరథ, జయేందర్, దామోదర్ గౌడ్, మేఘనాథ్‌రెడ్డి, చంద్రశేఖర్, పాండు గౌడ్, గౌరిగె రాజు, సదానంద్ గౌడ్, బర్కం వెంకటేష్, కార్తిక్, దీక్షిత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# 16న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు రావుల జంగయ్య
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు శ్యామ్ సుందర్
- చీదేడ్‌లో ఇంటింటికి కరపత్రంతో ప్రచారం



మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 07) : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు రావుల జంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు శ్యామ్ సుందర్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని చీదేడ్ గ్రామంలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ , వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాసిందన్నారు. 12 గంటల పని విధానంతో కార్మికులను వెట్టి చాకిరి చేయించాలని కుట్రలు చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు కట్టబెట్టి దేశ భవిష్యత్తుని ప్రశ్నార్థకంగా మార్చి దేశ సంపదను కార్పోరేట్లకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. ఈ నెల 16 న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకయ్య, సీఐటీయు నాయకులు జంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తెలకపల్లి రవి, నాయకులు సువర్ణ, బాలమణి, శ్యామలమ్మ, రామకృష్ణ, సత్యనారాయణ, యాదయ్య,తుషారాణి, నాగిళ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## సిఐ గురువారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి07):పహాడీ షరీఫ్ నూతన సీఐ గురువారెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ. మంగళవారం 18 వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీనారాయణ స్థానిక నాయకులు గుండు నర్సింగ్,కే శ్రీకాంత్ తదితరులు కలిసి సిఐ గురువారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సిఐని కోరారు.

## చిరంజీవిని సన్మానించిన తూళ్ల వీవేందర్‌గౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 7): ప్రముఖ సినీ నటులు, మా నాన్న దేవేందర్ గౌడ్ సన్నిహితులు అయిన మెగాస్టార్ చిరంజీవిని వారి నివాసంలో కలిసి కేంద్ర ప్రభుత్వం ఆయనకు దేశ అత్యున్నత పౌర పురస్కారాల్లో రెండవది ఐన పద్మ విభూషణ్ ప్రకటించిన నేపథ్యంలో తూళ్ల వినయేందర్‌గౌడ్ దంపతులు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్‌గౌడ్ దంపతులు పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా వీరేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. మా నాన్న దేవేందర్ గౌడ్‌తో తనకు వున్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ఆయన మాతో ఎంతో ఆత్మీయంగా మాట్లాడరని ఎంతో సంతోషం కలిగిందని అన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారిణి



ఆమనగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 7 )యాసంగి పంటల పరిశీలన లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని.విఠాయిపల్లి గ్రామంలో వరి, జొన్న, వేరుశనగ మొదలగు పంటలను ఆమనగల్లు వ్యవసాయ అధికారిని అరుణకుమారి పరిశీలించారు. ఇందులో భాగంగా నాట్లు వేస్తున్న రైతులతో మాట్లాడి వరి పంటలో కొసలు తుంచి నాటడం వల్ల కాండంతొలచు పురుగు గుడ్లు పెట్టడం నివారించవచ్చని రైతులకు సూచించనైనది తద్వారా కాండంతొలచు పురుగు ఆశించడం నుండి వరి పంటను కాపాడుకోవచ్చని రైతులకుసూచించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి మీనాక్షి, రైతులు నారమని పార్వతమ్మ, జంగమ్మ, పూరటిటి లక్ష్మి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 7 ) ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. డిటిడిఈఓగా ఎం. శిరీష, ఏటిడిఓగా ప్రీతి, ప్రధానోపాధ్యాయులుగా శివాని వ్యవహరించారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన బాలికల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రామచంద్రయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తాండూరు ప్రాంతంలో అభివృద్ధి పనుల

# జాడ ఎక్కడ కనిపించడం లేదు

- ఎమ్మెల్యే బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు
- ఎక్కడకు రమ్మన్న వస్తాం.. తేల్చుకుందాం..
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



మీడియా సమావేశంలొ మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి.

తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 07)ః తాండూరు సెగ్మెంట్ ప్రాంతంలోనీ ఏ గ్రామంలో చూసినా అభివృద్ధి పనుల జాడ అసలుకే కనిపించడం లేదు అని తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని తన నివాసంలో బుదవారం నాడు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తమ ప్రభుత్వ హయాంలో ఎంతో కృషి జరిపి వివిధ రకాల అభివృద్ధి పనుల కోసం కోట్లాది రూపాయల మేరకు నిధులు మంజూరు తెచ్చాను అని ఆయన చెప్పారు. కొత్త ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే ఎక్కడ అభివృద్ధి పనులు చేయడం లేదు అని అన్నారు. తాను ఫెక్ ప్రొసీడింగ్స్ తెచ్చాను అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అనడం తప్పు అని ఒక్క బోగస్ ప్రొసీడింగ్ చూపిస్తే రాజకీయ నుండి తప్పుకుంట అని రోహిత్ రెడ్డి పేర్కొన్నారు.అభివృద్ధి విశయంలో తేల్చుకోవడానికి సిద్దంగా ఉన్నామని, ఎక్కడికి రమ్మన్నా వస్తాం చౌరస్తా కా....లేక నీ ఇంటికి రమ్మన్నా వస్తాం అని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఛాలెంజ్ చేశారు.ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేసే బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరు అని ఆయన అన్నారు.మేము తాండూరులోనే పుట్టిన వాళ్ళం, ఇక్కడనే ఉంటాం ఇక్కడే చస్తాం అని ఆయన అన్నారు.తాండూరు ప్రాంతం ప్రజలు బిఆర్ఎస్ పార్టీనీ బాగానే ఆదరించారని తనకు ఎనభై వేలకు పైగా ఓట్లు వచ్చాయి అని అతి కొన్ని ఓట్లతోని కొన్ని కారణాలతో ఓటమి చెందడం జరిగింది అని ఇప్పుడు ఎంపీ ఎన్నికల్లో తమ పార్టీ తడాఖాను చూపిస్తాం అని ఆయన అన్నారు. ఒక ప్రణాళికను సిద్ధం చేసుకొని మున్ముందు ప్రతి గ్రామానికి తిరుగుతం అని ఆయన అన్నారు. ముఖ్య నేతలతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసుకొని అన్నీ చర్చిస్తాం అని చెప్పారు. ఎవరు భయపడవలసిన అవసరం లేదు అని పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ కోసం పని చేయాలి అని తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలొ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దీప నర్సింహులు, నేతలు శ్రీనివాస్ చారి, నర్సింహులు,నర్సిరెడ్డి,విజయ్ కుమార్,శోభా రాణి,తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణకు

# విద్యార్థులందరికీ మాత్రలు అందించాలి

- 12న జిల్లాలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ వెల్లడి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి07)ఃనులి పురుగుల నివారణకు విద్యార్థులందరికీ మాత్రలు అందించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఈ నెల 12వ తేదీన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, కళాశాలలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈనెల 19వ తేదీలోగా జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులందరికీ 100 శాతం నివారణ మాత్రలు అందించే లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రతి సంవత్సరం 1 నుండి 19 సంవత్సరాల వయసు వరకు రెండుసార్లు మాత్రలు అందించడం జరుగుతుందని, 2 సంవత్సరాల వయసు లోపు వారికి అర మాత్ర, 2 నుండి 19 సంవత్సరాల వయసు వారికి 1 మాత్ర అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మాత్ర వేసుకునే ముందు విద్యార్థులు భోజనం చేసే విధంగా ఉపాధ్యాయులు, అధికారులు పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా, అంగన్వాడి వర్కర్లు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పాల్వన్ కుమార్, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకాదేవి , జిల్లా సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి, మెప్మా పీడీ రవికుమార్ , డిఐఓ డాక్టర్ బుచ్చిబాబు, స్టాటిస్టికల్ ఆఫీసర్ చంద్రశేఖర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న జిల్లా అధికారులు.

# అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించాలి

## కాంగ్రెస్ పార్టీ బ్లాక్ టూ అధ్యక్షులు కర్రె భరత్ కుమార్



కుల్కచర్ల, మేజర్ న్యూస్( ఫిబ్రవరి07):అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ టూఅధ్యక్షులు కర్రె భరత్ కుమార్ అన్నారు.మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థినిలకు ఆయన స్టడీ మెటీరియల్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యాసిస్తున్న విద్యార్థిని విద్యార్థులందరికీ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవి,నాయకులు వెంకటయ్య, నర్సింలు, ఎల్లయ్య,బాబు,లాలు,కృష్ణ,వెంకట్ వినోద్,వెంకట్, రాములు, యాదయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నేటికి గ్రామాలలో మౌలిక సదూపాయాలు కరువు

### బాజాపా జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి



మర్పల్లి మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి07) నేటికి గ్రామాలలో కనీస మౌలిక సదూపాయాలు లేక ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నట్లు వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి దృష్టికి వచ్చిందని మండల బాజాపా అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్ తెలిపారు.మర్పల్లి మండలంలోని దామస్తాపూర్ గ్రామంలో బాజాపా ఆద్వర్యంలో పలేకుపోదాంఅనే కార్యక్రమంలో భాగంగా బుధవారము జిల్లా అధ్యక్షుని దృష్టికి గ్రామస్తులు పలుసమస్యలను తీసుకువచ్చారు. మురుగు కాలువలులేక గ్రామంలోని అంతర్గతరొడ్డుల పై మురుగునీరు చేరి అనేక ఇబ్బందులకు గురువుతున్నారు. పాఠశాలలో మూత్రశాలలులేక విద్యార్థులు, భహీర్భూమికి వెళ్ళాలంటె తీవ్ర ఇబ్బందులు దుర్కోంటున్నారు. పాఠశాలకు కంపౌండ్‌వాలు లేక కొందరు మద్యంప్రియులు తాగిన కాలి సీసాలను పాఠశాలఆవరనలో వేయడం ఎంతో ఏయమైన చర్యగా ఆయన పేర్కోన్నారు. ఈకార్యక్రమంలో రామేశ్వర్, రఘుపతియాదవ్, నర్సిహ్మారెడ్డి, లక్కీరాంలు గ్రామస్తులు పాల్గోన్నారు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి

### లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 07)ఃసంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలన్ని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... యావత్ భారతదేశంలో 15 కోట్ల జనాభా కలిగిన బంజారా లంబాడీలు ఉన్న ప్రత్యేకంగా తెలంగాణలో 40 లక్షల జనాభా కలిగిన గిరిజనుల ఆరాధ్య దైవం అయినటు వంటి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15న అధికారికంగా సెలవు ప్రకటించాలని అన్నారు. ఇందులో భాగంగా గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించి విద్యా, ఉద్యోగాల్లో ను గిరిజనులు వెనుక పడుతున్నారని అలాగే తండాలకు గ్రామ పంచాయతీలుగా నామకరణం మాత్రమే చేశారు. వాటిని రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ప్రకటించాలి, ప్రతి గ్రామ పంచాయతీకి 10 కోట్ల నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆలయ పునర్నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- నిర్వాహకులు కరణం ప్రహ్లాద్ రావు, భీంరెడ్డి, శేరి రాంరెడ్డి



విరాళం అందిస్తున్న భరత్ కుమార్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 07)ఃఆలయ పునర్నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని నిర్వాహకులు కరణం ప్రహ్లాద్ రావు, భీంరెడ్డి, శేరి రాంరెడ్డి అన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్యాటగడ్డలో నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ ఆలయ పునర్నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షుడు కర్ర భరత్ కుమార్ లక్ష రూపాయల విరాళం అందించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ... ఆలయ పునర్నిర్మాణంలో దైవకార్యానికి విరాళం అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, కాంగారి ఆంజనేయులు, చంద్రకాంత్, వార్వాల అంజిలయ్య, కర్రె వినోద్ కుమార్, బాబు, రాములు, బాలకృష్ణ, వెంకట్, కృష్ణరెడ్డి, కండక్టర్ చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పదవికి మాత్రమే వీడ్కోలు.. ప్రజాసేవకు కాదు

## - పదవి లేకున్నా ప్రజలకు సేవ చేస్తా : మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్
## - సర్పంచ్, పాలకవర్గాన్ని పూల వర్షంతో స్వాగతం పలికి సన్మానించిన గ్రామస్తులు








కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07): సర్పంచ్‌గా తన పదవికి మాత్రమే వీడ్కోలని , ప్రజాసేవకు కాదని కొత్తూర్ మండలం ఎస్. బి. పల్లి తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ అన్నారు. ప్రజాసేవ చేయాలన్న తలంపు ఉన్నవారికి పదవులతో నిమిత్తం లేదని, నిస్వార్థంగా సేవ చేసేవారికి ప్రజల్లో చిరస్థాయి గుర్తింపు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. కొత్తూరు మండలం ఎస్.బి పల్లి గ్రామ మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్,పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బందికి గ్రామస్థుల ఆధ్వ ర్యంలో అభినందన సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పూలవర్షంతో స్వాగతం పలికి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్.బిపల్లి గ్రామ పాలక వర్గం కృషితో గడిచిన ఐదేళ్లలో తమగ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిచేసినట్లు పలువురు గ్రామస్థులు, నాయకులు కొనియాడారు.అనంతరం మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన దగ్గర నుండి ఈ ఐదేండ్ల కాలంలో గ్రామాభివృద్ధికి పంచాయతి పాలకవర్గం చేసిన కృషిలో భాగస్థులైనవారికి కృతజ్ఞతలు తెలిపారు. తమ పదవి కాలం పూర్తయినప్పటికి ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఎమ్మె బాలరాజు, కో ఆప్షన్ సభ్యులు లింగారం సురేష్ గౌడ్, వార్డు సభ్యులు, పంచాయతి సిబ్బందితో పాటు నాయకులు మల్‌రెడ్డి సుధాకర్‌రెడ్డి , ఎమ్మె మల్లేష్, ఎమ్మె హరిత, కడాల శ్రీశైలం, దండు బిక్షపమ్మ, కడాల మల్లమ్మ , మన్నె రాజు, ఎమ్మె కలమ్మ, సున్నాల బాలమణి, సోమనగుర్తి యాదయ్య, దండు అమృత, అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అవకాశం ఇవ్వండి



**- ఎమ్మెల్యేను కోరిన ముచ్చర్ల సంపత్ కుమార్**

**- కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు : ఎమ్మెల్యే రంగారెడ్డి**

యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 07): ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. బుధవారం తొర్రూరు పార్టీ కార్యాలయంలో యాచారం కాంగ్రెస్ పార్టీ నేతలతో ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని తప్పకుండా గుర్తిస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ముచ్చర్ల సంపత్ కుమార్ మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేశానని ఎమ్మెల్యేకు గుర్తు చేశారు. పార్టీలో ఒకే పార్టీని ఒకే నాయకుని నమ్ముకుని పార్టీ కార్యకర్తల కోసం నిరంతరం పనిచేశానని అన్నారు. నేను పార్టీకి చేసిన సేవలను గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరారు. యాచారం కాంగ్రెస్ పార్టీ నేతలు సంపత్ పదవి అడగడం న్యాయమేనని ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి ముత్యాల వెంకటరెడ్డి జైపాల్ రెడ్డి మాజీ ఎంపిటిసి అరవింద్ నాయక్ ఇటికాల లక్ష్మారెడ్డి మాజీ సర్పంచ్ దింది మధుకర్ రెడ్డి అఖిల్ ఖాన్ కొండల్ బాలరాజ్ జన్మ గుండాలు తాండ్ర మహేష్ గణేష్ వన్నాడవు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల మరమ్మతులు చేపట్టాలని మంత్రికి వినతి..



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 7) ః చేవెళ్ల నియోజకవర్గంలో రోడ్లన్ని అధ్వానంగా మారాయని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ ఆధ్వర్యంలో బుధవారం రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. చేవెళ్ల నియోజకవర్గంలో హిమాయత్ నగర్ నుండి తంగపడల్లి, ముడిమ్యాల, రావులపల్లి, మేడిపల్లి, తంగడపల్లి నుంచి ఎల్వర్తి, ప్రొద్దటూర్, టంగటూర్ గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా అధ్వానంగా మారవడంతో ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, రోడ్ల మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించాలని మంత్రిని వేడుకున్నారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. చేవెళ్ల నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల, గుండాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, నక్క బుచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా పెద్దపులి కిషన్



నియామక పత్రాన్ని అందుకుంటున్న దృశ్యం....

గండిపేట్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 07)రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా పెద్దపులి కిషన్ ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈ మేరకు బుధవారం డిసిసి చెల్లా నరసింహారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని పెద్దపల్లి కిషన్ అందుకున్నరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించడం సంతోషంగా ఉందని అన్నారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మాజీ సర్పంచ్ గండయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్స్ అందజేసిన ఆర్ఆర్ ఫౌండేషన్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి07):పహాడీ షరీఫ్ జడ్పీహెచ్ఎస్ ఉర్దూ మీడియం స్కూల్ లోని విద్యార్థినీల సౌకర్యార్థం శానిటరీ ప్యాడ్స్ అందజేసిన ఆర్ఆర్ ఫౌండేషన్ సంస్థ.మంగళవారం స్థానిక నాయకులు కొండల్ యాదవ్ ఆధ్వర్యంలో పహాడీ షరీఫ్ ప్రభుత్వ ఉర్దూ మీడియం విద్యార్థినీల సౌకర్యార్థం ఆర్ఆర్ ఫౌండేషన్ సంస్థ చైర్మన్ జీ.సీతా రెడ్డి,టీటీడీ మెంబర్ సభ్యులు శానిటారీ ప్యాడ్స్ లను స్కూల్ ప్రిన్సిపల్ సలీంకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌస్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన చైర్మన్ మధుమోహన్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 7): తుక్కుగూడ మున్సిపాలిటీ రావారాల రెండవ వార్డులో బుధవారం 12 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మధుమోహన్ మాట్లాడుతూ..మున్సిపాలిటీలోని అన్ని వార్డులను అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బోద యాదగిరిరెడ్డి, ఎరుకల శివకుమార్‌గౌడ్,కొండల్‌రెడ్డి, అంబోజీ శ్రీకాంత్ యాదవ్,గుంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో పడి చిన్నారి మృతి



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 7)ః చెరువులో పడి చిన్నారి మృతి చెందిన సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మణికొండ మున్సిపల్‌లోని పుప్పాలగూడలోని నివాసం ఉండే జనార్ధన్ కుమార్తె మోక్షిత (14 నెలలు) 6వ తేదిన సాయంత్రం తప్పిపోవడంతో బుధవారం పుప్పాలగూడలోని పక్కనే ఉన్న ముస్కు చెరువులో శవమై తెలింది. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని చెరువులో ఉన్న మోక్షితను పంచనామా కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అన్యం పుణ్యం ఎరుగని ఆ పాపని మరణించడం చూసి తల్లిదండ్రులు శోకానికి అంతు లేకుండా పోయింది. 14 నెలలు ఉన్న పాప చెరువు దగ్గరకు ఎలా వెళ్లింది అనేది ప్రశ్నార్థకంగా మారింది. పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం..

మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 7)ః ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని గురించి పట్టణాలలో స్వయం సహాయక బృందాలు, పట్టణాభివృద్ధి సంస్థ రిసోర్స్ పర్సన్స్ ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా మణికొండ మున్సిపల్ కమిషనర్ పాల్గుణ కుమార్ మాట్లాడుతూ చేతి వృత్తుల వారి సంఖ్య గణనీయంగా ఉన్నదని, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, మంగలి, చాకలి, వడ్డెర, అవసలి, కంసాలి, కులవృత్తుల వంశ పారపర్యంగా కొనసాగిస్తున్న వారందరిని విశ్వకర్మలుగా పిలుస్తున్నారని, ఈ క్రమంలో 18 కుల వృత్తుల వారి జీవితాల్లో వెలుగు నింపడమే ఈ పథకం యొక్క ఉద్దేశ్యం అని అన్నారు. ఈ పథకానికి అర్హులకు ప్రోత్సాహకంగా 15000 రూపాయలు అందించడంతో పాటు గుర్తింపు కార్డు ధృవీకరణ పత్రం అందజేస్తారని తెలిపారు. మొదటి విడత లక్ష రూపాయల వరకు రుణ సదుపాయం అందజేస్తారని తిరిగి 18 మాసాలలో చెలించాలని, రెండోవిడత రెండు లక్షలవరకు లోన్ అందజేస్తారని 36 నెలల్లో తిరిగి చెల్లించాలని పేర్కొన్నారు. పి.ఎం. స్వనిధి, ముద్ర, పిఎంఇజిపి ద్వారా లోన్ పొంది తిరిగి చెల్లిండంతో విఫలమైన వారికి ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి అనర్హులని తెలిపారు. దీనికోసం ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా, రేషన్ కార్డుతో , డిజిటల్ సేవా కేంద్రాలలో ఆన్లైన్ నమోదు చేసుకొవాలని తెలిపారు. మున్సిపల్ వారు వారి వివరాలను ధృవీకరిస్తారని తెలిపారు.

## తాండూరులో జరిగిన శుభ కార్యాల్లో

# పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

● బిజీ బిజీగా గడిపిన పైలెట్



తాండూరు మేజర్ న్యూస్ ( పిబ్రవరి 07)ః తాండూరు ప్రాంతంలో జరిగిన వివిధ శుభ కార్యక్రమాలతో పాటు పలు కార్యక్రమాల్లో తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి బుదవారం నాడు పాల్గోన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అయన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలతొ కలసి ఆయన బిజీ బిజీ గా గడిపారు ముందు గా ఉదయం తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ నేతలపై మండి పడ్డారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని ఇలాగే కొనసాగితే ప్రజలతో కలసి తిరగబడుతం అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఓటమితో ఎలాంటి దిగులు చెందకుండా ప్రజలు బాగానే ఆదరించారు అని కొన్ని కారణాలతో ఓటమి చెందడం జరిగింది అని ముమ్మందు జరిగే ఎంపీ ఎన్నికల్లో తడాఖా చూపు ధం అని నేతల్లో కార్యకర్తల్లో దౌర్యం నింపారు ఆ తర్వాత వివిధ శుభ కార్యక్రమాలలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా బచ్చున్ వెల్ఫేర్ ట్రస్ట్ ప్రతినిధులు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూల దండలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు నేతలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతి గృహాల్లో వసతులు సౌకర్యాలు మెరుగు పర్చండి

● బీసీ సంఘం నేత రాజ్ కుమార్ వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ ( పిబ్రవరి 07)ః ప్రభుత్వ వసతి గృహాల్లో వసతులు సౌకర్యాలు మెరుగు పరచి సిబ్బందికి అండ గా ఉండాలి అని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు, తాండూరు సెగ్మెంట్ బీసీ సంఘం కన్వీనర్ ఇన రాజ్ కుమార్ కందుకూరి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న హాస్టల్ సిబ్బందిని బుదవారం నాడు బీసీ సంఘం నేతలతో కలిసి పరామర్శించారు. మూడు రోజుల క్రితం యలాల్ లోని హాస్టల్ లో సిలెండర్ పేలి సిబ్బంది తీవ్రంగా గాయపడి ఇక్కడ చికిస్తా పొందుతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రాజ్ కుమార్ కందుకూరి మాట్లాడుతూ.. వసతి గృహాల్లో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి అని ఆయన మండి పడ్డారు. వసతి గృహాల్లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులతో పాటు సిబ్బంది నానా ఇబ్బందులూ పడుతున్నారు అని అన్నారు. సిలెండర్ ప్రమాదంలో గాయ పడ్డవారినీ వెంటనే కార్పొరేట్ ఆస్పత్రులకు తరలించాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించక పోతే



ఆందోళనకు దిగ వాల్సి వస్తుంది అని రాజ్ కుమార్ చెప్పారు. బాధితులను పరామర్శించిన వారిలో బీసీ సంఘం నేతలు సయ్యద్ సుకుర్, లక్ష్మణా చారి, వెంకటేష్, సాయి శివ, రాము ముదిరాజ్, జుంటిపల్లి వెంకట్ ఃరమేష్, నవీన్, తదితరులు ఉన్నారు.

# బాల్క సుమన్ క్షమాపణ చెప్పాలి

● మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలు యాదవ్ ● ఘట్‌కేసర్‌లో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 07): సీఎం రేవంత్‌రెడ్డిని అసభ్య పదజాలంతో దూషించిన బాల్క సుమన్ తక్షణమే క్షమాపణ చెప్పాలని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలు యాదవ్ అన్నారు. బుధవారం ఘట్‌కేసర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మామిళ్ల ముత్యాలు యాదవ్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డిపై బాల్క సుమన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయేస రికి మతిభ్రమించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని అన్నారు. బాల్క సుమన్ సీఎం రేవంత్‌రెడ్డికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సి.హెచ్. మచ్చేందర్‌రెడ్డి, ప్రధానకార్య దర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, కౌన్సిలర్ కడుపోళ్ల మల్లేష్, నాయకులు ఉల్లి అంజనేయులు యాదవ్, మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్, కొంతం అంజిరెడ్డి, బొక్క ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధారూర్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వేణుగోపాల్ గౌడ్



ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్.

ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 07)ః ధారూర్ ఎస్ఐగా వేణుగోపాల్ గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఇక్కడ ఎస్ఐ గా పనిచేస్తున్న సంతోష్ కుమార్ బదిలీపై పరిగి ఎస్ఐగా వెళ్లడంతో బషీరాబాద్ ఎస్ఐగా పనిచేసిన వేణుగోపాల్ గౌడ్ ధారూర్ ఎస్ఐగా ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారికి సత్వర న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు. వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు. శాంతి భద్రతలను కాపాడుతానన్నారు. మండల ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన తెలిపారు. ప్రజలు ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## చన్‌గోముల్ నూతన ఎస్ఐగా మధుసూదన్ రెడ్డి



పూడూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 07)ః శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని నూతన ఎస్సై మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం చెన్గోముల్ నూతన ఎస్సైగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై గిరన్న బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఎస్సైగా మధుసూదన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు ముఖ్యంగా సైబర్ క్రైమ్ బాల్యవివాహాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సహకరించాలని తెలిపారు. అత్యవసరమైతే 100 కాల్ చేయాలని సూచించారు విద్యార్థులు యువత ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు చట్టాలను. ఎవరైనా అతిక్రమించిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.

## గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలి

కొడంగల్ తహసీల్దార్, ప్రత్యేకాధికారి బీ.విజయ్‌కుమార్



సంగాయిపల్లిలో గ్రామ సభలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి బీ.విజయ్‌కుమార్

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 7):
గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికా రుల దృష్టికి తీసుకురావాలని కొడంగల్ తహసీల్దార్, ప్రత్యేకాధికారి బీ.విజయ్ కుమార్ అన్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. బుధవారం కొడంగల్ మండలంలోని సంగా యిపల్లి గ్రామంలో ప్రత్యేకాధికారి బీ.విజయ్‌కుమార్ గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో నర్సరీ, పాడుబడిన బావి, మురుగునీటి కాల్వలను పరిశీలించారు. ఈ నెల 14 వరకు గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమా లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రత్యేకాధికారి బీ.విజయ్ కుమార్‌ను రిటైర్డ్ హెచ్‌ఎం హన్మయ్య, గ్రామస్థులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వసీంఅక్రం, గ్రామస్థులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

★ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి



బోరు మోటర్ ను పరిశీలిస్తున్న పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 07)ఃగ్రామంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని 13వ వార్డులో గత రెండు రోజుల నుండి మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ తెలియజేయడంతో అందుబాటులో ఉన్న బోరు మోటర్ ను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించి త్రాగునీటి సమస్య తలెత్తకుండా బోరు మోటార్ ను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 7):
విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. బుధవారం దుద్యాల మండల కేంద్రంలోని నేతాజీ విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. హెచ్‌ఎంగా రాఘవేందర్, ఎంఈవోగా ముదస్సిర్, డీఈవోగా రమేశ్, పీఈటీగా శ్రీనాథ్‌గౌడ్‌లతో పాటు 13 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. స్వయం పరిపాలనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి.రాఘవేందర్‌యాదవ్, ఉపాధ్యాయులు శ్వేత, రఘుయాదవ్, శ్రీనివాస్‌గౌడ్, జయశ్రీ, అన్వర్, సాగరిక తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు ప్రతి యేటా రూ.20 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి

- విికారాబాద్‌లో యునైటెడ్ పూలే ఫ్రెండ్ ఆధ్వర్యంలో బీసీల హక్కుల సాధనకై రౌండ్ టేబుల్ సమావేశం
- హాజరైన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

వికారాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 07): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఈనెల 11న పూలే 197 జయంతి సందర్భంగా ఆవిష్కరించాలని, బీసీల జనగణన చేసిన తర్వాతే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గౌలికర్ ఫంక్షన్ హాల్లో యునైటెడ్ పూలే ఫ్రెండ్ ఆధ్వర్యంలో బీసీల హక్కుల సాధనకై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.... కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు బీసీ డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆ హామీలలో ప్రతి సంవత్సరం బీసీలకు రూ. 20వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని రేవంత్ రెడ్డి అన్నారని,దానిని నేటి నుంచి జరిగే బడ్జెట్ సమావేశాల్లో దానిని ఇంప్లిమెంట్ చేయాలన్నారు. జనగణన చేపట్టి బీసీలకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలుపరిచే బీసీలను రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగ కల్పనలో ముందు ఉంచాలని తెలిపారు. తక్షణమే బిసి కులగణన చేపట్టి లోకల్ బాడీ ఎన్నికలకు వెళితే బీసీలకు అనేక ప్రజాప్రతినిధుల స్థానాలు కైవసం చేసుకునే అవకాశం మెండుగా ఉంటుందన్నారు.పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ఏప్రిల్ 11న 197 జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆలోపు ప్రతిష్ఠించాలని లేకపోతే 12న ఇందిరాపార్కులో మహాధర్నా చేపడతామని హెచ్చరించారు. జన గణనపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి తెస్తామని దేశ మొత్తం ఏకం చేసి ఉద్యమిస్తామని అన్నారు.బీసీలు ప్రధాన వివిక్షకు కావడం చేత సివిల్ పరీక్షల్లో 4365 ఉద్యోగాలలో 27 శాతం ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీలు ఉద్యోగావకాశాలు దక్కాయని,మిగిలిన ఉద్యోగాలు జనరల్ కోటలో పోయాయని వివరించారు. బీసీలను ఏకం చేస్తూ...రీడ్,రైట్, ఫైట్ నినాదం తో ముందుకు వెళ్తామన్నారు.హిందూకోడ్ బిల్లు కొరకు అంబేద్కర్ రాజకీయ పదవికి రాజీనామా చేసినట్లు గుర్తుచేశారు.బిసిల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేయాలని,బిసి సంక్షేమం కోసం బిసి సంక్షేమాన్ని ఏర్పాటు చేసి మంత్రి పెట్టాలని అన్నారు.పూలే ఆలోచన విధానాన్ని బిసిల హక్కుల కొరకు పోరాడాలని సూచించారు.మానవ జీవన విధానానికి బిసి కులాలు పునాదులుగా నిలుస్తున్నాయని,బిసిలు చదువుల్లో రాణించాలని తెలిపారు.సామాజికంగా బిసిలు చాలా వెనుకబడ్డారు.బిసిల ఎదుగుదలకు రిజర్వేషన్లు అత్యంతాశ్యకం.హాలోకు బదులుగా జై పూలే జై భీం అని నినదించాలని అన్నారు.రాబోవు ఏప్రిల్ 11 నాటికి అసెంబ్లీలో పూలే విగ్రహాన్ని స్థాపించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేద్దామన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు తుచ తప్పకుండా అమలు చేయాలని,కేంద్రంలో బిసిలకు ఒక ప్రత్యేక శాఖ పెట్టాలని డిమాండ్ చేశారు.పాఠ్యాంశాలలో పూలే గురించి చేర్చాలని ప్రభుత్వానికి విన్నవించారు. రాజకీయాలకు అతీతంగా బిసిలు అందరూ ముందుకు రావాలని బీసీలను కోరారు.ఇప్పటి వరకు బిసిలు ఇతరుల కోసం పని చేశారు. కానీ ఇప్పుడు బిసిల ఎదుగుదల కొరకు కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, విద్యావంతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రమాబాయి జయంతి వేడుకలు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 07):డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ బ్లాక్ బి అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్ అన్నారు. రమాబాయి జయంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ... బాబాసాహెబ్ విదేశాల్లో ఉండి చదువుకుంటున్న రోజుల్లో కుటుంబ భారాన్ని మోస్తూ పిడకలు అమ్మి వచ్చిన డబ్బుతో అంబేద్కర్ చదువుకు సహకరించిన ఉత్తమురాలు రామాబాయి అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కనకం మొగులయ్యా, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్, స్థానిక నాయకులు గుండుమల్ల నర్సింహులు, జెట్టిగల్ల వెంకటయ్య, సతీష్ నాయక్, వెంకట్, కృష్ణ, బాలకృష్ణ, బాబు, జాని భాయ్, యాదగిరి, వెంకట్రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు – ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 7): గ్రామాలలో ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హెచ్చరించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. అన్ని శాఖలలోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీరు కొరత, విద్యుత్, రోడ్లు, ప్రభుత్వ పాఠశాలల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి కృషి చేయాలి అన్నారు. గ్రామాలలో గంజాయి, బెల్టు షాపులను నిర్మూలించడానికి సంబంధిత అధికారులు పాటుపడాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అక్రమంగా కబ్జాకు గురైన పార్కు స్థలాలను గుర్తించి ఫెన్సింగ్ వేయాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక అధికారులే సర్పంచుల్లా భావించి విధులను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. గ్రామాలలో అత్యవసర సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి కేటాయించిన నిధులను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. హైదరాబాదు వలె శివారు గ్రామపంచాయతీలు కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు కృపేష్, సుకన్య భాష, అడిషనల్ పిడి నీరజ, తహసిల్దార్ అన్వర్ ఖాన్, ఎంపీడీవో వెంకటమ్మ, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాతా రమాబాయిఅంబేద్కర్ చేసిన త్యాగాలు చిరస్మరణీయం

చేవెళ్లలో మాతా రమాబాయి జయంతి వేడుకలు..



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 7) : మాతా రమాబాయిఅంబేద్కర్ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేగరి మహేష్ కొనియాడారు. అలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బేగరి ప్రభాకర్ అధ్యక్షతన మాతా రమాబాయిఅంబేద్కర్ 126వ జయంతి వేడుకలు చేవెళ్ల అంబేద్కర్ భవన్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్టర్‌బీఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పెద్ద పెద్ద చదువుల చదవడానికి ముఖ్య కారణం మాత రామాబాయి అని, పేడ పిసికి పిడకలు కొట్టి తన భర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చదువుల కోసం డబ్బులు పంపించిదన్నారు. కటిక పేదరికం అనుభవిస్తూనే తన కడుపులో పిల్లల్ని పొగొట్టుకున్న తన జాతి బిడ్డల ప్రయోజనాల కోసం సర్వం త్యాగం చేసిందన్నారు. తన భర్త అంబేద్కర్ ఈ సమాజంలో ఉన్న అంటరానితనం కుల వివక్ష సమసమాజ నిర్మాణ పోరాటంలో ఏనాడు అడ్డు తగలకుండా తన భర్తకు ఎంతో ప్రోత్సాహంగా ఉంటి జాతి ప్రయోజనాల కోసం తన బిడ్డలను తాగ్యం చేసిన త్యాగధనరాలు మాతా రమాబాయి అని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతికి చేసిన సేవలు, రాజ్యంగంలో కల్పించిన హక్కులు, రిజర్వేషన్లు, మన అనుభవిస్తున్న ప్రతి ఒక్కటిదాని వెనుక మాతా రమాబాయి త్యాగం ఉందన్నారు. విద్యార్థులు చైతన్యవంతులు కావాలని, ప్రతి ఒక్కరు ఆమె అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, అలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు మైలారం సుబ్రమణ్యం, తెరుపల్లి ప్రవీణ్, గణేష్, నవాబ్, చేవెళ్ల, షాబాద్, శంకర్ పల్లి, ఫరూక్‌నగర్ మండలాల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, సత్యనారాయణ, లక్ష్మణ్, ఆంజనేయులు, సంఘం సభ్యులు శంకర్‌ముదిరాజు తదిరులు ఉన్నారు.



# విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

- కమిషనరేట్ ఆఫ్ కాలేజ్‌మెట్ ఆశ్ర



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 7) : విద్యార్థులు లక్ష్యంతో చదవాలని కమిషనరేట్ ఆఫ్ కాలేజ్‌మెట్ ఆశ్ర అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో పిల్లల కోసం తొలిమెట్టు కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.... విద్యార్థులకు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు విద్యబోధించడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులు లక్ష్యంతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంచనలత మాట్లాడుతూ.... విద్యార్థులకు చదవంటే జీవితమని, నాలుగురికి విద్యనందించడం భగవంతుడు ఇచ్చిన గొప్ప వరమన్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో విద్యబోదించిన ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లను అభినందించారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 1 ప్రొగ్రామ్ ఆఫీసర్ జ్యోతి మాట్లాడుతూ....పిల్లల కోసం తొలిమెట్టు కార్యక్రమంలో 80 మంది విద్యార్థులు వాలంటర్లుగా ప్రతి శనివారం ప్రభుత్వ పాఠశాలలు వెళ్లి విద్యా మహోన్నత కార్యక్రమం చేపడుతారన్నారు. ఉత్తమ ప్రతిభకనబర్చిన విద్యార్థులు సర్టిఫికెట్స్ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రూప్నా రవింద్రన్, వైష్ణవి, షక్‌మహబూబ్, రవిందర్, సతీష్, వెంకటమ్మ, రాగిణి, స్వర్ణలత, శకుంతల, విరేశం, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# అమ్మో... హాస్టల్‌లో గజ్జల శబ్ధం... విద్యార్థినిలు భయం భయం

- విచారణ చేపట్టిన జిల్లా విద్యాశాఖ అధికారిని రేణుకా దేవి
- హాస్టల్లో ఏమీ లేదు..కేవలం చంద్రమ్మ ఆడిన నాటకమేనంటూ తెల్చేసిన అధికారులు
- హాస్టల్ వాచ్మేన్ విధుల నుంచి చంద్రమ్మను తొలగించిన విద్యాశాఖ అధికారిని
- నవాబుపేట మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఘటన


విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ రేణుకాదేవి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి07):గత వారం రోజులుగా ఆదర్శ పాఠశాలలో గజ్జల శబ్దం వస్తుందంటూ భయం గుప్పెట్లో ఉన్న విద్యార్థులకు చివరకు ఊరట లభించిందనే చెప్పవచ్చు.ఇదే విషయంపై వాట్సప్ పలు గ్రూపుల్లో వచ్చిన ఎస్‌ఎంఎస్ల ను చూసిన విద్యాశాఖ అధికారిని రేణుకా దేవి బుధవారవ వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాలల్లోని బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థినీలను, వార్డెన్,అక్కడ పనిచేసే ఉద్యోగులను హాస్టల్లో జరిగే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ గజ్జల చప్పుడు భయం అనేది కేవలం హాస్టల్లో పని చేసే చంద్రమ్మ అనే వాచ్మేన్ సృష్టించిన కట్టు కథ నేనంటూ జిల్లా విద్యాశాఖ అధికారిని రేణుకాదేవి విచారణలో బయటపడడంతో వాచ్మేన్ విధుల నుంచి చంద్రమ్మను తొలగించినట్లు తెలుస్తుంది.చంద్రమ్మ ఆడిన నాటకంలో విద్యార్థినిలు బలవడమే కాకుండా కొందరికి జ్వరాలు రావడం, మరికొందరు ఇంటికి పరుగులు తీయడం జరిగిందని అధికారులు చెప్పుకొచ్చారు. ఏది ఏమైనా వాచ్మేన్ చంద్రమ్మను తొలగించిన కూడా హాస్టల్లో వచ్చే గజ్జల చప్పుడు మానేనా...? లేదంటే ఇదే పునరావృత్తం అయ్యేనా..?అనేది తెలియాల్సి ఉంది.అదేవిధంగా జిల్లా విద్యాధికారిని రేణుకాదేవి విద్యార్థినుల్లో ఉన్నటువంటి భయాన్ని తొలగించేందుకు బుధవారం రాత్రి వారితో పాటే ఉంది అవగాహన చేసి విద్యార్థులతో కలిసి హాస్టల్లో నిద్రిస్తారని తెలిపారు.ఈ వసతి గృహాన్ని సందర్శించిన విచారణ చేసిన వారిలో ఎంపిడివో సుమత్రమ్మ,ఎస్ఓ ఆశలత,వార్డెన్ నాగమణి,ప్రధాన ఉపాధ్యాయురాలు సత్యసిద్దార్థిని,విద్యార్థి సంఘ నాయకులు శ్రీహరి,ఉన్నారు.



# ఘట్‌కేసర్ సిఐ గోవర్ధనగిరిని కలిసిన పసులాది చంద్రశేఖర్ ముదిరాజ్



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 07):
ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ నూతన సిఐగా ఇటీవల బాధ్యతలను స్వీకరించిన గోవర్ధనగిరిని ఘట్‌కేసర్ భజరంగ్‌దళ్ సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షుడు పసులాది చంద్రశేఖర్ ముదిరాజ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పోలీస్‌స్టేషన్‌లో సిఐని కలిసిన ఆయన శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ సభ్యులు శ్రవణ్, గణేష్, విజయ్, రిషి వరణ్, శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో వసతులు మెరుగుపర్చాలి

● జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్



బాధితురాలిని పరామర్శిస్తున్న బీసీ సంఘ సభ్యులు రాజ్‌కుమార్



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07)ః బుధవారం యాలాల్ మండల కేంద్రంలో గల బిసి బాలికల హాస్టల్లో సిలిండర్ లీకై జరిగిన అగ్ని ప్రమాదంలో గాయాల పాలైన చికిత్స పొందుతున్న హాస్టల్ సిబ్బందిని జిల్లా ఆసుపత్రిలో అనిత బసమ్మ ఫర్జానా బేగం లను పరామర్శించిన జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ యాలాల మండల బిసి సంఘం అధ్యక్షులు చెన్నారం లక్ష్మణాచారి వారికి మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించాలని వెంటనే వారిని హైదరాబాద్‌కు తరలించాలని డిమాండ్ చేశారు.

వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని హాస్టల్లో మినరల్ వాటర్ వసతులు సరిగా లేక విద్యార్థులు అవస్థల పాలవుతున్నారని బీసీ సంఘం నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకూర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేశం, బీసీ సంఘం నాయకులు ప్రకాష్ గౌడ్, సాయి, శివ, రమేష్, వెంకట్ రాము తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలి



దోమ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 07)ః దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్లు ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ మాట్లాడుతూ... ఆశాలకు రెండు నెలల పెండింగ్ వేతనం వెంటనే ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో ఫిబ్రవరి 9 న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. కనీస వేతనం ఇవ్వాలి పరిస్థితిలో కనీస వేతనం రూ. 26,000లు ఉంటేనే ఒక కుటుంబం బతికే పరిస్థితి ఉందని కానీ కేంద్ర ప్రభుత్వం ఆశాలకు కేవలం రూ. 3,000లు మాత్రమే చెల్లిస్తుందన్నారు. 2013లో 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశం స్కీమ్ వర్కర్లలో భాగమైన ఆశాలను కార్మికులుగా గుర్తించి, కనీస వేతనం చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని నిర్ణయం చేసింది. 10 సంవత్సరాలు దాటినా కేంద్రం నేటికీ వీటిని అమలు చేయట్లేదు. పైగా ఎన్హెచ్ఎం స్కీమ్కు 60% బడ్జెట్ను తగ్గించి ।నిర్వీర్యం చేస్తున్నది. ఈ విధానాల వల్ల ఆశాలు తీవ్రంగా నష్టపోతున్నారు.ఎన్హెచ్ఎం స్కీమ్, ఆశాల పట్ల వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర బిజెపి । విధానాలను నిరసిస్తూ ఎనోచ్ఎం స్కీమ్కు బడ్జెట్ పెంచాలని, ఆశాలకు కనీస వేతనం రూ. 26,000 లు చెల్లించాలని, రాష్ట్రంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశాలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని 2024 ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో రాష్ట్రంలోని ఆశా వర్కర్లందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో ఆశలు మాధవి, రమాదేవి, అతియ, బుడ్డమ్మ, సత్తెమ్మ, యశోద, లక్ష్మి, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

## గ్రామాలను సందర్శించిన అధికారులు



యాలాల్‌లో గ్రామ సభ

యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07)ః యాలాల, పగిడిపల్లి, ఎన్కేపల్లి, గ్రామాలలో ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించి గ్రామసభల ద్వారా వచ్చే వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి రాకుండా గ్రామాల్లో పరిశుభ్రత హరితహారం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం, ద్వారా కూలీలకు పని, గ్రామాలలో మంజూరైన సిసి రోడ్లపై పంచాయతీ కార్యదర్శి ద్వారా తీర్మానం తీసుకోవాలని సూచించారు.

ఆయా గ్రామలలో ప్రత్యేక అధికారులు చర్చించారు అనుమతు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని సూచించారు. గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి. మండల కేంద్రంలో ప్రత్యేక అధికారి యాలాల తహసీల్దార్ మునీరుద్దీన్‌పగిడిపల్లి గ్రామంలో పశువైద్య అధికారి శ్రీకర్ రెడ్డి,ఎన్కేపల్లి గ్రామంలోఎంపీవో యాదయ్య, ఈగ్రామ సభలో గ్రామంలోని ముఖ్యమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామలలో ముఖ్యంగా వీధి దీపాలు,మురికి కాలువలు,మిగతా అన్నీ సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారం చేస్తానని దీనికి అందరూ సహకరించాలని కోరారు.

నీటిని వృధా చేయరాదనీ కోరారు. ఈ కార్యక్రమంలో యాలాల తహసీల్దార్ మునీరుద్దీన్, కార్యదర్శి అంజయ్య గౌడ్, అక్బర్ బాబా,రాజేందర్ రెడ్డీ,కమ్మరి శేఖర్,మొయిజ్, అహ్మద్,రాపోల్ రాములు, గ్రామస్థులు,పంచాయతీ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



పగిడిపల్లి గ్రామంలో గ్రామ సభ

# లూనాను ఢీకొట్టిన లారీ...

## వ్యక్తికి తీవ్ర గాయాలు



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 7): లూనా (ద్విచక్రవాహనం)ను లారీ ఢీకొట్టిన సంఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల మేరకు..కొడంగల్ మండలంలోని ఖాజఅహ్మద్‌పల్లి గ్రామానికి చెందిన గడ్డమీది చిన్నపకీరప్ప పని నిమిత్తం టీఎస్ 08 హెచ్‌బీ 0760 నెంబరు గల లూనాపై బుధవారం కొడంగల్‌కు వచ్చాడు. ఈ క్రమంలో తిరిగి సొంత గ్రామానికి వెళ్తుండగా కొడంగల్ పట్టణ శివారులోని శ్రీ గాయత్రి పాఠశాల సమీపంలోకి రాగానే హైదరాబాద్ నుంచి సేడం వైపు వెళ్తున్న యంహెచ్ 12 టీవీ 3944 నెంబరు గల లారీ వెనక నుంచి లూనాను ఢీకొట్టింది. ఈ సంఘటనలో పకీరప్ప కింద పడిపోగా కాళ్లపై నుంచి లారీ టైర్ వెళ్లడంతో రెండు కాళ్లు నుజ్జునుజ్జయ్యాయి. గమనించిన స్థానికులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన

## బాల్క సుమన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

★ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నరసింహ నాయక్



చౌడపూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 07)ః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నరసింహ నాయక్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డిని చెప్పుతో కొడతాను అని అనడం సరైన పద్ధతి కాదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి లేదంటే అడుగు అడుగున కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున అడ్డుకుంటారని హెచ్చరించారు.వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు.

## గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరించాలి

● డిటిడిఓ కొటాజి



దోమ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 07)ః దోమ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీలో వివిధ శాఖలతో బుధవారం ఏర్పాటు చేసిన గ్రామ సభలో డిటిడిఓ కొటాజి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడు రోజులలో ఉపాధ్యాయులు మినహాయించి మిగతా అన్ని శాఖలు పాల్గొని గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతి సమస్యను పరిష్కరించేలా కృషి చేయాలని, గతంలో సర్పంచులు అందించిన సేవల కంటే ప్రత్యేక అధికారుల సేవలే భేష్ గా ఉండాలని అన్నారు. గ్రామంలో వీధి దీపాలు, ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను త్వరగా పుడ్చాలని, ముఖ్యంగా నీటి ట్యాంకులను ప్రతి నెలలో మూడు సార్లు క్రమం తప్పకుండా కడగాలని హెచ్చరించారు. విధులలో నిర్లక్ష్యం, ఆలసత్వం వహించిన చట్ట పరంగా చర్యలు తీసుకోన బడునన్నారు. అనంతరం జెడ్పిహెచ్ ఎస్ బాలుర పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఈడిగి రమేష్ గౌడ్, స్థానిక ఎంపిటిసి అనిత, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ జాకటి వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు యాదయ్య గౌడ్, ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిశుభ్ర గ్రామాలే లక్ష్యం

▶▶ ఈ నెల 7 నుండి 15 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు ▶▶ కార్యాచరణ రూపొందించిన సర్కార్

▶▶ యువత, మహిళలు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయాలని ఆదేశం ▶▶ మండలంలో 23 గ్రామపంచాయతీలు



మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 07) : గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావించింది. ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా మార్చాలన్న లక్ష్యంతో ఈ నెల 7వ తేది నుండి 15 తేది వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించింది. సర్పంచుల పదవీ కాలం పూర్తవడంతో ఈ నెల 2 నుండి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడంతోపాటు పారిశుద్ధ్య నిర్వహణకు నిర్ణయించింది. కార్యక్రమాల్లో యువత, మహిళ, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

★ సమస్యలు గుర్తించి, పరిష్కరించాలి :

మంచాల మండలంలో 23 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వారం రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టనున్నారు. మొదటి రోజు ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పర్యటించి సమస్యలన్నిటిని గుర్తిస్తారు. రోజుల వారిగా కార్యాచరణ రూపొందించి, వారం రోజుల్లోగా వాటిని పరిష్కరించాల్సి ఉంటుంది. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజలందరికీ సురక్షితమైన తాగునీటిని సరఫరా చేయాలని, రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దటి లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. చివరి రోజు పండుగ వాతావరణంలో ముగింపు కార్యక్రమాలు జరపాలని, పనితీరు ఆధారంగా మండలాల వారిగా ఉత్తమ గ్రామపంచాయతీలను ఎంపిక చేసి ప్రశంసాపత్రాలను అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

★ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు ఇవే...

★ ప్రతిరోజు గ్రామాల్లో రోడ్లు శుభ్రం చేసి, డ్రైనేజీలో పూడిక తీయాలి. మరికి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి.

★ వీధుల్లో రోడ్లపై గుంతలను పూడ్చివేయాలి.

★ పాఠశాలలు, అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రాలు బస్‌షెల్టర్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేయాలి.

★ ఖాళీగా ఉన్న ప్లాట్లలోని నీటిని తొలగించాలి. శిథిలావస్థలో ఉన్న ఇళ్లు, భవనాలను కూల్చివేయాలి.

★ నిరుపయోగంగా ఉన్న బావులు, బోరుబావులను పూడ్చివేయాలి.

★ మురికి కాల్వల్లో నీళ్లు నిల్వ ఉండే ప్రాంతాల్లో దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్ వేయాలి. వీధుల్లో దోమల స్ప్రే చేయాలి.

★ శుక్రవారం డ్రై డేగా పాటించి, ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించాలి. పరిసరాలను శుభ్రం చేయాలి.

★ పకడ్బందీగా నిర్వహించాలి :



ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను అధికారులు స్థానిక యువత, మహిళలతో కలిసి పకడ్బందీగా నిర్వహించాలి. షెడ్యూల్‌లో సూచించిన రోజువారీ పనులను తప్పకుండా చేపట్టాలి. ప్రత్యేక అధికారులు, మాజీ ప్రజాప్రతినిధుల సహకారంతో విజయవంతం చేయాలి.

– శ్రీనివాస్, ఎంపీడీవో, మంచాల

## కేసీఆర్‌పై సి.ఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి : కడ్తాల్ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07): తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్‌పై సి.ఎం. రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే తీసుకోవాలని కడ్తాల్ జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంలు డిమాండ్ చేశారు. ఈ మేరకు కడ్తాల్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 5న జరిగిన మీడియా సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ సి.ఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మీడియా ముఖంగా ఒక రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తిని రండా అని సంబోధించడం ఎంతవరకు సమంజసమన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను బిఆర్‌ఎస్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆగమైపోతున్న తెలంగాణను తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఉద్యమించి ప్రత్యేక రాష్ట్రం సాధించిన కేసీఆర్‌ను రేవంత్‌రెడ్డి దుర్భాషలాడడం అహంభావానికి నిదర్శనమన్నారు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయి ఉండి ఎంతో హుందాగా వ్యవహరించాల్సిన ఆయన చిల్లర మాటలు మాట్లాడడం రేవంత్‌రెడ్డి సంస్కారానికి అద్దం పడుతున్నాయని తెలిపారు. కేసీఆర్ పట్ల రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని దశరథ్‌నాయక్, ఎడ్మ సత్యంలు డిమాండ్ చేశారు. ఈసమావేశంలో కడ్తాల్ మండల వైస్ ఎంపిపి ఆనంద్, మండల బిఆర్‌ఎస్ నాయకులు జోగు వీరయ్య, కొప్పు కృష్ణ, మాజీ వార్డుసభ్యులు, నాయకులు శ్రీను, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తలకొరివి పెట్టి కన్నతల్లి రుణం తీర్చుకున్న కుమార్తె

★కన్నీటి పర్యంతమైన బంధుమిత్రులు, గ్రామస్తులు

నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07):ఆలాన, పాలనా చూడాల్సిన తండ్రి గత ఏడాది కిందట అనారోగ్యంతో తనువు చాలించగా, కంటికి రెప్పలా కాపాడుకునే కన్నతల్లి అనారోగ్యం పాలై అర్ధంతరంగా మృతిచెందడంతో ఇక నాకు దిక్కేవరని దిక్కులు పిక్కటిల్లేలా రోధించిన ఆ కూతురు దీనగాథ చూపరులను కంటతడి పెట్టించింది. హృదయ విదారక సంఘటన నందిగామ మండల కేంద్రంలో ఆలస్యంగా వెలుగు చూసింది. నందిగామ మండల కేంద్రానికి చెందిన ఏకుల శంకరమ్మ –ఎల్లయ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు. వీరు కాయకష్టం, కూలినాలి చేసి పెద్ద కుమార్తె వివాహం జరిపించగా కొన్నేళ్ల తర్వాత ఎల్లయ్య అనారోగ్యం పాలై మృతి చెందారు. దినసరి కూలిగా పని చేస్తూ తల్లి శంకరమ్మ చిన్న కూతురు రాధికను చదివిస్తూ కుటుంబ భారాన్ని మోస్తూ జీవనం సాగిస్తుండేది. ఇదిలా ఉండగా అనారోగ్యం బారినపడి శంకరమ్మ ఆసుపత్రి పాలైంది కుటుంబీకుల, బంధుమిత్రుల ఆసరాతో ఆస్పత్రిలో చికిత్సపొంది ఇంటికి చేరుకుంది. ఆమెకు శ్వాస పీల్చుకోవడం ఇబ్బందిగా మారడంతో కుటుంబ సభ్యులు మంగళవారం



ఉదయం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు శంకరమ్మ మృతి చెందిందని తెలపడంతో తనతో పాటు ఉన్న చిన్న కూతురు రాధిక ఎటు తోచక దిక్కుతోచని స్థితిలో కుప్పకూలిపోయింది. అమ్మా నాన్న లేని అనాథగా మారిన రాధిక తన బాధను దిగమింగుకొని కన్నతల్లి శవయాత్రలో అన్నీతానై కుండ పట్టి, తలకొరివి పెట్టి, దహన సంస్కారాలు నిర్వహించడం బంధువులు, గ్రామస్థులను కన్నీంటిపర్యంతగావించింది. తనకు అన్ని బాగోగులు చూసుకునే తల్లి చనిపోవడంతో తాను దిక్కులేని అనాథగా మారానని ఆ చిన్నారి రోదనలు మిన్నంటాయి.

## 18 వ డివిజన్‌లో మంచినీటి సరఫరాను ప్రారంభించిన మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 07); బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ శ్రీబాలాజీ టౌన్షిప్ కాలనీలో మంచినీటి సరఫరాను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బీ ఎం సి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బుధవారం 18 వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ బండారి మనోహర్ ఆధ్వర్యంలో శ్రీ బాలాజీ టౌన్షిప్ కాలనీలో మంచినీటి సరఫరాను కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. కాలనీవాసులతో చర్చించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, నేనవత్ బాలు నాయక్, నాయకులు ఎర్ర జైహింద్, పోన్నాల రాజేందర్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి ఉపాధ్యక్షులుకు కొత్త పాండుగౌడ్, కాంగ్రెస్ నాయకుల సత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులుగా ఇటీవలే నియమితులైన యాచారం వెంకటేశ్వర్లుగౌడ్‌ను మంగళవారం మాడ్గుల ఎంపిటసని సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్ , ఇర్విన్ మాజీ సర్పంచ్ గాదెమోని యాదయ్యగౌడ్, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లుగౌడ్ నివాసానికి చేరుకొని ఆయనను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి అభినం దించినట్లు సింగిల్‌విండో డైరెక్టర్ జగన్‌గౌడ్ వివరించారు. వై.వి.ని సత్కరించినవారిలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉడుతల నందీశ్వర్‌గౌడ్, గౌని సురేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, మహేందర్, రమేష్, ధను, రాజేష్ తదితరులు ఉన్నట్లు జగన్‌గౌడ్ వివరించారు.

## శరవేగంగా జరుగుతున్న హనుమాన్ దేవాలయ ఆలయ నిర్మాణం

★అభయాంజనేయ స్వామి దేవాలయ గోపురానికి పూజలు

★రెండు శతాబ్దాలకు చెక్కుచెదరకుండా పూర్తిగా రాతి కట్టడమేదేవస్థాన కమిటీ చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 07); గ్రామంలో బడి గుడి తప్పకుండా భవిష్యత్తు తరాలకు అందించాలనే లక్ష్యంతో పూర్తిగా శిలా (రాతి) నిర్మాణంతో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మిస్తున్నామని కమిటీ చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో బుధవారం హనుమాన్ దేవాలయం నూతన గోపుర నిర్మాణానికి కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆలయ విశిష్టత మన సాంప్రదాయాలను ముందు తరాలకు అందించే లక్ష్యంతో ఆగమ పండితుల సూచన మేరకు ఆలయ నిర్మాణం జరుగుతుందని సభ్యులు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి స్వామివారి ఆలయానికి విరాళాలు అందజేస్తే ఇంకా పనులు వేగవంతం అవుతాయని కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. నా తరపున గ్రామస్తులకు వేద పండితులు ఆ దేవదేవ కృప ఆశీర్వచన అందజేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఎంసి కార్పొరేటర్ బిజెపి ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మర్రి జగన్మోహన్ రెడ్డి, నాదర్గుల్ నాయకులు హనుమంత్ రెడ్డి, అశోక్ , కుమార్, మల్లేష్, నిమ్మల శ్రీకాంత్ గౌడ్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బొంపల్లిలో బాల్కసుమన్ దిష్టిబొమ్మ దహనం


దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

దోమ,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 07)ః తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డిని స్థాయికి మించి అసభ్య పదజాలంతో దూషించిన చెన్నూరు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను వెంటనే అరెస్టు చేయాలని బొంపల్లి గ్రామ కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. బుధవారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో పరిగి, మహబూబ్నగర్ ప్రధాన రోడ్డుపై బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

పది సంవత్సరాల బీఆర్ఎస్ హయాంలో అక్రమంగా సంపాదించిన సొమ్మును చూసుకొని సుమన్ ఇష్టమొచ్చినట్లు సీఎంపై అవాకులు, చవాకులు పేలుతున్నారని ఆరోపించారు. పదవి లేక బాల్క సుమన్ పిచ్చిపట్టి సీఎంపై నీచమైన వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. త్వరలోనే ప్రజలు సుమన్‌కు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాకలను బాల్క సుమన్ ఉపసంహరించుకోని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ముద్దం బాల్ రాజ్, కుర్వ రమేష్, బషీర్, ప్రభాకర్, గుడిసే రాములు, బోయిని చంద్రశేఖర్, కలిమ్, అప్పగాళ్ల రమేష్, ఉదన్ రావు పల్లి యాదయ్య, చాకలి భాస్కర్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతిని వైభవంగా నిర్వహించాలి



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07)ః సేవాలాల్ మహారాజ్ జయంతిని అంగరంగ వైభవంగా ప్రతి తాండలలో, మండలంలో, జిల్లాలో జరుపుకోవాలని రాష్ట్ర అధ్యక్షుడుగా వారు పిలుపునిచ్చారు. సేవాలాల్ సేన రాష్ట్ర ప్రజా ప్రతినిధుల ఫోరం అధ్యక్షులు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అజయ్ మాట్లాడుతూ సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15 తారీఖు నాడు జరుపబోయే కార్యక్రమ మీద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సేవ లాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని అన్ని కుల సంఘాలు పార్టీలకు అతీతంగా కార్యక్రమం పండుగ వాతావరణం 15 తేదీ నుండి నెల ఆఖరి తేదీ వరకు జరుపుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన మహిళలను ధర్మ జాగరణ మహారాజులను కలుపుకొని భోగి బండారు కార్యక్రమం జరుపుకుంటూ భారీగా తరలివచ్చి విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు జై సేవాలాల్ నినాదాలతో ప్రతి ఇంట్లో సేవాలాల్ బండార్ కార్యక్రమం జరుపుకోవాల ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మజాగరణ అధ్యక్షులు కిసన్ స్వామి, అదేవిధంగా వికారాబాద్ జిల్లా సేవాలాల్ సేన కుటుంబ సభ్యులు గిరిజన నాయకులు రాజు, శంకర్, గోపాల్ పాల్గొన్నారు.

# శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి


వదువరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైలెట్

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (పిబ్రవరి 07)ః తాండూర్ మండల పరిధిలోని కరణ్ కోట్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివ కిషోర్ వివాహానికి హాజరై నూతన వధూవరులకు అక్షంతలు వేసి మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆశీర్వదించారు. టిఆర్ఎస్ పార్టీ. నాయకులు పాల్గొన్నారు.



## లైసెన్స్‌లకోసం దళారులను, మధ్యవర్తులను సంప్రదించవద్దు: ఈస్ట్ జోన్ ఆర్.టి.ఓ. వి. సుభాష్ చంద్రరెడ్డి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతూర్పు జోన్ పరిధిలో నివసించేవారు డ్రైవింగ్ లైసెన్స్‌లకోసం దళారులను, మధ్యవర్తులను ఆశ్రయిం చవద్దని,ఏదైనా అను మానాలు ఉంటే,నేరుగా తమ కార్యాల యం లోనున్న సిబ్బందిని సంప్రదించి,తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని ఈస్ట్ జోన్ ఆర్.టి.ఓ. వి. సుభాష్ చంద్ర రెడ్డి తెలిపారు.

గురువారం ఆయన ప్రత్యేకంగా "మేజర్‌న్యూస్"తో మాట్లాడుతూ 18ఏళ్ళు పైబడిన ప్రతి ఒక్కరు తప్పని సరిగ్గా డ్రైవింగ్ లైసెన్స్‌ను తీసుకోవాలని, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం మంచిదికాదని, చట్టరీత్యా నేరమని, తలిదం డ్రులుకూడ ఏవరికైతే 18 ఏళ్ళు నిండుతాయో,వారికి తమ కార్యాలయంద్వారా తగిన డ్రైవింగ్ లైసెన్స్‌లను ఇప్పించేవిధంగా తగిన చొరవ తీసుకోవాలన్నారు. కొందరు దళారులు, మధ్యవర్తులు తాము డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పిస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పె వారి మాటలు నమ్మవద్దని, లైట్ లర్నింగ్ లైసెన్స్‌కోసం మీ సేవలో ముందుగా స్లాట్ బుకింగ్ చేసుకుంటే,లైసెన్స్‌కోసం ఏ తేదిన తమ కార్యాలయానికి రావల్సి ఉంటుందో వాటికి సంబంధించిన పూర్తి సమాచారం మీకు మీ సేవా ద్వారా తెలుస్తోందన్నారు. గతంలో డ్రైవింగ్ లైసెన్స్‌లకోసం మీ సేవా ద్వారా స్లాట్ బుకింగ్ చేసే పద్ధతి అమలులో ఉండేదికాదని, మారుతున్న కాలానికి అనుగుణంగా డ్రైవింగ్ లైసెన్స్ జారీలోకూడ ఎంతో మార్పులు వచ్చాయన్నారు. స్లాట్ బుకింగ్ చేసుకున్న తర్వాత తమ కార్యాలయానికి వచ్చేటపుడు మీ సేవాలో సమర్పించిన అన్ని డాక్యుమెంట్లను తప్పని సరిగ్గా వెంట తీసుకురావల్సి ఉంటుందని,ఒకవేళ అందులో ఏలాంటి డాక్యుమెంట్లు తక్కువగా ఉంటే,అట్టి దరఖాస్తులను ఎం.వి.ఐ. తిరస్కరిస్తారన్నారు. దరఖాస్తుదారులు తప్పని సరిగ్గా రవాణా శాఖ రూపొందించిన నియమ,నిబంధనలను పూర్తిగా పాటిస్తే,డ్రైవింగ్ లైసెన్స్ జారీలో ఏలాంటి జాప్యం లేకుండ సత్వరమే లైసెన్స్‌ను

## కరణ్‌కోట్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పి.విఠల్ రెడ్డి

- మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా
- నూతన ఎస్ఐ పి.విఠల్ రెడ్డి




తాండూరు రూరల్,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి07)ఃకరణ్‌కోట్ ఎస్ఐగా పి.విఠల్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఇది వరకు ఇక్కడ పని చేసిన ఎస్.మధుసూ, దన్ రెడ్డి బదిలీపై చన్గోముల్ పిఎస్‌కు వెళ్లగా ఆయన స్థానంలో మొమిన్‌పేట్ ఎస్ఐగా పనిచేసిన విఠల్ రెడ్డిని కరణ్‌కోట్ ఎస్ఐగా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్ఐ పి.విఠల్ రెడ్డి తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్,తాం డూరు రూరల్ సీఐ అశోక్‌లను మార్యదపూర్వకంగా కలిసి బోకేలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ విఠల్ రెడ్డి మాట్లాడుతూ.....మండలంలో శాంతిభద్రతల పరి రక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అందుకోసం మండలంలోని ప్రజాప్రతినిధులు,రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు తనకు సహకరించాల న్నారు. అందరి సహకారంతో కరణ్‌కోట్ పోలీస్ స్టేషన్‌ను జిల్లాలోనే ఆదర్శవంతం గా తీర్చిదిద్దుతానన్నారు.

## తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వికారాబాద్ జిల్లా కన్వీనర్‌గా తెలుగు రాఘవేందర్ ముదిరాజ్


నియమాకపత్రం అందుకుంటున్న రాఘవేందర్.

వికారాబాద్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి07): తెలంగాణ ఫిషరీస్ సొసైటీ ఆఫీసులో రాష్ట్ర అధ్యక్షుడు పిట్టల రవీందర్ ముదిరాజ్ వికారాబాద్ జిల్లా తెలంగాణ ఫిషరీస్ సొసైటీ కన్వీనర్‌గా తెలుగు రాఘవేందర్ ముదిరాజ్ ను బుధవారం నియమిం చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కన్వీనర్ రామన్న ముదిరాజ్, సంగారెడ్డి జిల్లా కన్వీనర్ మహేష్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ మన్నే వెంకటేష్ ముదిరాజ్, ఆర్సిపూర్ మండల అధ్యక్షులు బాలకృష్ణ ముదిరాజ్, తెల్లాపూర్ మున్సిపల్ ఇంచార్జ్ పట్నం లక్ష్మణ్ ముదిరాజ్, నాయకులు మాణిక్యం ముదిరాజ్, తెలుగు శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో సమస్యలు లేకుండా పరిష్కరించే బాధ్యత మన అందరిదీ

### తహసిల్దార్ ఆర్. మనోహర్ చక్రవర్తి



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07)ః గ్రామంలో సమస్యలు లేకుండా పరిష్కరించే బాధ్యత మనందరి పైన ఉందని తాసిల్దార్ ఆర్ మనోహర్ చక్రవర్తి అన్నారు. బుధవా రం మండల పరిధిలోనిఅప్రమాది కలన్ అప్రమాది కుర్దు గ్రామాలను సందర్శించి గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడు తూ... మంచినీటి సరఫరా హరితహారం పారిశుద్ధం పై పలు సలహాలు సూచన లు ఇచ్చారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని పంచా యతీ కార్యదర్శిని ఆదేశించారు. ప్రజలు ఎప్పుటికప్పుడు ఏదైనా సమస్య గ్రామం లో ఉన్న తమ దృష్టికి తేవాలని సూచించారు. అధికారులు సిబ్బంది బాధ్యతగా వ్యవహరించి ప్రజల సమస్య లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి మైపాల్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# మొండి గౌరెల్లి పాలకవర్గానికి ఘనంగా సన్మానం



- పదవికే విరమణ... ప్రజా సేవకు.. కాదు
- గ్రామ ప్రజలందరికీ అభినందనలు
- నా జీవితం ప్రజా జీవితానికి అంకితం.. బండి మీద కృష్ణ

యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 07): మండల పరిధిలో మొండి గౌరెల్లి లో పాలకవర్గానికి శాలువాతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. మంగళవారం అనంతరం వార్డు సభ్యులు. ఉప సర్పంచ్ గ్రామ సిబ్బందితో గ్రామపంచాయతీ అధికారులతో వారు చేసిన సేవలను గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధి దేహంగా. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సేవ చేయాలన్న సంకల్పంతో మమ్మల్ని ఆశీర్వదించి అభిమానించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.మాజీ సర్పంచ్ బండి మీద కృష్ణ మాట్లాడుతూ గ్రామ సర్పంచిగా రెండుసార్లు ఎన్నుకున్న ప్రజలకు శిరస్సు వంచి అభినందనలు తెలిపారు. 10 సంవత్సరాల కాలములో గ్రామ అభివృద్ధి కోసం కృషి చేశానని తెలిపారు. సిసి రోడ్లు. డ్రైనేజీ సమస్యలు లేకుండా మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేశానని తెలిపారు. గ్రామ ప్రజలకు నిరంతరం వాళ్ళ కష్టసుఖాలను అందుబాటులో ఉన్నాను. పల్లె ప్రకృతి వనం. డంపింగ్ యార్డ్. త్రాగునీరు. వీధిలైట్లు హరితహారం పచ్చదనం పరిశుభ్రత అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధిలో ముందున్నామని తెలిపారు. నా జీవితం ప్రజా జీవితానికి అంకితం చేస్తున్నాను. పదవి ఉన్నా లేకున్నా... ప్రజా సేవ లో ముందు ఉంటానని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తాండ్ర లక్ష్మమ్మ. ఉప సర్పంచ్ మేకల యాదగిరి రెడ్డి. వార్డు సభ్యులు మొగిలి అంజమ్మ. కుంటి పాండు యాదవ్. గుర్రం బాలమని. ఎట్టి లక్ష్మయ్య. రేణుక. సెక్రటరీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

## ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్

బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 07);ఈనెల 16 వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఏ ఐ టీ యూ సీ ఆటో యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి తోపాటు బాలాపూర్ మండల కార్యదర్శి నరేందర్ కోరారు. బుధవారం నాడు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నందు ఏ ఐ టి యు సి యూనియన్ ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ఈ నెల 16 న జరిగే సమ్మెకు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పోస్టర్ రిలీజ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ....కేంద్ర భారతీయ జనతా పార్టీ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ఫిబ్రవరి 16 న జరిగే సమ్మెకు కార్మికులు ఉద్యోగ సంఘాలు, రైతు సంఘాలు గ్రామీణ బందు కు పిలుపునిచ్చాయ ని అన్నారు.ప్రభుత్వ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్ పరం చేస్తుందని మౌలిక వసతులు లీజు ల పేరుతో ప్రవేటీకరిస్తుందనీ కార్మికులకు పీ ఎఫ్, ఈ ఎస్ ఐ ఇన్సూరెన్స్ పనిగంటలు కార్మిక హెల్పర్ బోర్డు ల ధరల పెరుగుదల పేదరికం లేని సమాజాన్ని ఆర్థిక



విధానాలను నిర్లక్ష్యం చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 16 న జరిగే దేశవ్యాప్త సమ్మెకు సిద్ధం కావాలని కార్మికులను సమ్మె జయప్రదం చేయాలని అందరూ కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యూ సి సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బస్సులు అనేకం....షెల్టర్ మాత్రం లేదు

- విద్యార్థులకు, ప్రయాణికులకు తప్పని కష్టాలు   - శ్రీరామ కాలనీలో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కరువు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి07): ప్రయాణికులకు బస్సులు ఎన్ని ఉన్నా అక్కడ వేచి ఉండే ప్రయాణికులకు బస్సుషెల్టర్ లేకపోతే ఎంత నరకంగా ఉంటుందో శ్రీరామ కాలనీ ప్రజలను చూస్తే అర్థమవుతుంది.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో బస్సులు మాత్రం అనేకంగా ఉన్నాయి.... కానీ ప్రయాణికులకు బస్సు షెల్టర్, మరుగుదొడ్లు లేక అనేక అవస్థలు పడవలసిన పరిస్థితి నెలకొంది.దీంతో ఎండాకాలం, వానాకాలం ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా టాయిలెట్ల సౌకర్యం లేక మహిళ ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. టాయిలెట్లు ఉన్న వాటికి అడ్డుగా నిర్మాణాలు చేపట్టడంతో అవి కనిపించే పరిస్థితి లేదు.బాలాపూర్ మండలం,జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో వేల జనాభా ఉంది. కాలనీలో పరిశ్రమలు ఎక్కువగా ఉండటంతో అనేక ప్రాంతాల నుంచి వచ్చి ప్రజలు జీవిస్తుంటారు. అలాగే ఇక్కడ ప్రయాణాలు కూడా ఎక్కువనే జరుగుతుంటాయి.కాలేజీలకు వెళ్లే విద్యార్థులు,మహిళలు, వృద్ధులకు ప్రయాణం చేసేందుకు వీలుగా బస్సులు అనేకంగా ఉన్నాయి.కానీ బస్సు షెల్టర్లు, కనీస సౌకర్యాల కోసం మరుగుదొడ్లు లేక అటు విద్యార్థులు,వృద్ధులు మహిళలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా ఉదయం 7:00 గంటల నుండి 10 గంటల వరకు శ్రీరామ కాలనీలో బస్సు కోసం ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది.అలాంటి సమయంలో బస్సు షెల్టర్లు లేక ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దానికి తోడు అక్కడ సమయానికి టాయిలెట్లు లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కాలనీలో బస్సుల కోసం ప్రయాణికులు బస్సుషెల్టర్ లేకపోవడంతో షాపుల ఎదుట ప్రయాణికులు నిల్చోని ఉంటారు.నిత్యం శ్రీరామ కాలనీ నుండి వందల మంది ప్రయాణికులు, విద్యార్థులు బస్సులో ప్రయాణం చేస్తుంటారు. ప్రస్తుతం రాబోయేది ఎండాకాలం బస్సుల కోసం గంటలకొద్దీ ఎర్రటి ఎండలో రోడ్డు పక్కనే వేచి ఉండే పరిస్థితి.శ్రీరామ కాలనీలో పేద, మధ్య తరగతితో పాటు ధనికులు,రాజకీయ నాయకులు ఉన్న, సంవత్సరాల తరబడి కాలనీలో బస్సు షెల్టర్ లేకపోవడం బాధాకరం అంటున్నారు కాలనీ ప్రజలు. కనీసం ఇప్పుడైనా నాయకులు కానీ, మున్సిపల్,ఆర్టీసీ అధికారులు స్పందించి శ్రీరామ కాలనీలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్సుషెల్టర్ తో పాటు టాయిలెట్లను నిర్మించాలని కోరుతున్నారు ప్రజలు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



ఆమనగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 7 )ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామ సమీపంలో పెంటతాండవద్ద హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి సంఘటన సంబంధించి ఆమనగల్ ఎస్సై బలరాం నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విఠాయిపల్లికి చెందిన చెన్నయ్య తన వ్యవసాయ పొలం వద్దకు జాతీయ రహదారిపై ఎడమవైపు నుంచి నడుచుకుంటూ వెళుతుండగా స్కూటీ వాహనం చెన్నయ్య వెనుక నుండి ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషయమై బాదితుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

★కారు బైక్ ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు

ఆమనగల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగారెడ్డిపల్లి వై జంక్షన్ వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు ఇద్దరు గాయపడ్డారు. దీనికి సంబంధించి ఎస్సై బలరాం నాయక్ తెలిపిన విరాలిలా ఉన్నాయి. మాడుగుల మండలం కోలుకులపల్లి కి చెందిన భార్యాభర్తలు పోలే మాధర్ పద్మలు ద్విచక్ర వాహనంపై ఆమనగల్లు కు వస్తుండగా నవాబ్ పేట మండలం ఇన్మంన్ గండ్లకు చెందిన సత్యనారాయణ అనే వ్యక్తి కారు నడుపుకుంటూ వస్తుండగా జంగారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వై జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొంది.. ఈ ప్రమాదంలో మాదర్ పద్మలు తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులు జంతుకు అల్లాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై బలరాం తెలిపారు.

# పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులకు రాస్తారోకో




ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 7):పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సాగర్ రహదారిపై అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో ధర్నా నిర్వహించారు. బుధవారం ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు కందడి శ్రీరామ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో 5300 కోట్లకు పైగా ఫీజు రియంబర్స్మెంట్ నిధులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యార్థులపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పెండింగ్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ నిధులపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తే విద్యార్థుల పక్షాన నిలబడి ఉద్యమాలను ఉద్రుక్తం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఇబ్రహీంపట్నం పోలీసులు ఏబీవీపీ విద్యార్థులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో జగదీష్ ,సంజీవరెడ్డి ,శివకృష్ణ ,సాయికిరణ్ ,సందీప్ ,పవన్, మహేందర్ ,ఏబీవీపీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లులో రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 7 )ఆమనగల్లు పట్టణంలో రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మాత రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనీట్రైన్ కమిటీ కందుకూర్ డివిజన్ సభ్యులు జంతుక శంకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉన్నత విద్యాభ్యాసం గురించి రమాబాయి పాత్ర వర్ణనాతీతం అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పు యాదయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లేష్, బుద్ధ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు మీసాల రమేష్, బహుజన సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు కంబాలపల్లి అల్లాజీ, టిఎంఆర్పిఎస్ కల్వకుర్తి ఇంచార్జ్ యాదయ్య, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.